
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 27, ఫిబ్రవరి, 2024 | 16 పేజీలు


## రాజకీయ నాయకులతో ఈవీఎంగోడౌన్ మొదటిదశ తనిఖీ పూర్తి



16లో.. వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



### ప్రజావాణి దరఖాస్తులను

## వెంటనే పరిష్కరించాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, ప్రభాతవార్త : ప్రజావాణిలో చేసుకున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 3 దరఖాస్తులు వచ్చాయి.

16లో..

### ఇంకా భక్తులతో పోటెత్తుతున్న

# మేడారం



2 లో..

**మేడారం, ప్రభాతవార్త :** భక్తులలో భక్తి పారవశ్యం ఇంకా పెరుగుతుంది. మహాజాతర ముగిసినప్పటికి భక్తుల రాక ఇంకా కొనసాగుతుంది. లక్షలాది మంది భక్తులు తెలంగాణ ప్రాంతం నుండే కాకుండా ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ పొరుగు దేశాల నుండి వాహనాలలో తరలి వస్తున్నారు. మహా జాతరలో భక్తుల రద్దీ బాగా ఉంటుంది. ఇబ్బంది కరంగా ఉంది. దైవదర్శనానికి గంటల తరబడి క్యూలైన్‌లలో నిలబడి ఉండాలి. ఈ విషయాన్ని గమనించిన భక్తులు జాతర అనంతరం దేవతల దర్శనం సులువుగా ఉంటుందని భావించి జాతర ముగిసిన తరువాత వాహనాలలో నేరుగా గద్దెల ముందుకు వస్తున్నారు.

- జాతర అనంతరం అదేవిధంగా భక్తిపారవశ్యం
- భక్తులకు సేవలందిస్తున్న ఆర్టీసీ
- భక్తులతో నిండుతున్న జాతర పరిసరాలు
- ఈ సారి పెరిగిన హెలికాప్టర్ సర్వీస్ సేవలు

28 నుంచి 19 వరకు నిర్వహణ

జిల్లాలో 53 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

### ఇంటర్ పరీక్షలకు

## పకడ్బందీ ఏర్పాట్లు



'వార్త'తో డీఐఈవో ఎ.గోపాల్

ప్రభాతవార్త, వరంగల్ : ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నామని డీఐఈవో ఎ.గోపాల్ తెలిపారు. ఇంటర్ పరీక్షలకు సరిపడా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థులకు మౌలిక వసతులు సమకూరుస్తున్నామని వివరించారు.



2 లో..

### ఎర్రబంగారంతో

## ఏనుమాముల కళకళ

- ఎర్రబంగారం పండించిన రైతుకు మద్దతు కరువు
- మార్కెట్‌లో వ్యాపారుల మాయాజాలం
- దిక్కుతోచని స్థితిలో అన్నదాత



కలెక్టరేట్(మట్టెవాడ), ప్రభాతవార్త : వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్లోని ఎర్రబంగారంతో మిర్చి యార్డు నిండి కళకలాడింది. ఆసియా ఖండంలోని అతిపెద్ద మార్కెట్‌గా వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పేరున్న మార్కెట్. సెలవుదినాలు ముగించుకుని సోమవారం భారీ సంఖ్యలో మిర్చిబస్తాలు రావడంతో మిర్చి యార్డు మిర్చితో నిండిపోయింది.

8లో..

# ఇంకా భక్తులతో పోటెత్తుతున్న మేడారం



(మొదటి పేజీ తరువాయి..)

తొక్కిసలాట గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇబ్బందిగా ఉంటుందని భావించిన భక్తులకు జాతర ముగిసిన అనంతరం కూడా అదేవిధంగా నెలకొంది. వాహనాలు నేరుగా గద్దెల ముందుకు వస్తున్నాయి. అదేవిధంగా ఇదే వాహనాలు జంపన్నవాగు వద్దకు వస్తున్నాయి. వాగులో స్నానాలు చేసి నూతన వస్త్రాలు వేసుకుని కాలినడకన గద్దెలకు చేరుతున్నారు. మహాజాతరలో భక్తులు వాహనాలు లోపలికి రానివ్వలేదు. ఈ క్రమంలో అడవి ప్రాంతంలోనే ఆపుకుని చెట్లకిందనే దేవతలకు మొక్కులు చెల్లించారు. ఇప్పుడు అలాంటిది ఏమీ లేకుండా పోయింది. వన ప్రవేశం రోజునే పోలీసులు వెళ్ళిపోయారు. జంపన్నవాగులోని నల్లాల కింద స్నానాలు చేస్తున్నారు. భక్తుల రద్దీ తగ్గడం లేదు. గద్దెల ప్రాంతం, ఐటీడీఏ క్యాంపు ఆఫీసు, చిలకలగుట్ట, జంపన్నవాగు ఏరియా భక్తులతో నిండుకుని ఉంది.

### జాతరలో మందకోడిగా దుకాణాలు

జాతరలో దుకాణాలు మందకోడిగా ఉన్నాయి. భక్తులకు కావాల్సిన సామాగ్రిని అమ్మకాలు చేస్తున్నారు. పిల్లల ఆటవస్తువులు, ఇంట్లో అవసరాలకు కావాల్సిన పనిముట్లు, రకరకాల బట్టలు, బొమ్మల అమ్మకాలు సాగుతున్నాయి. పొరుగు జిల్లాల నుండి వచ్చిన వ్యాపారులు ఈ సారి తిరుగు పండుగ వరకు ఉంటామని అన్నారు. చిలకలగుట్ట, రెడ్డిగూడెం, జంపన్నవాగు, ఆర్టీసీ వై.జంక్షన్, కొత్తూరు, చింతలక్రాస్, ఊరట్టం క్రాస్ ఏరియాలలో షాపులు ఉండి అమ్మకాలు చేస్తున్నారు. గతంలో జాతర ముగియగానే ఆదివారం మూట ముళ్ళ సర్దుకొని వెళ్ళేది. ఇప్పుడు అలా కాకుండా దుకాణాలు తీయకుండా అలానే ఉంచి అమ్మకాలు చేస్తున్నారు.



జాతరలో ఇంకా సాగుతున్న హెలికాప్టర్ సేవలు

ఈ సారి జరిగిన జాతరలో జాతర ముగిసినప్పటికి హెలికాప్టర్ సేవలు ఇంకా కొనసాగుతున్నాయి. హెలికాప్టర్ ఎక్కి తిరగాలని కుతూహలంగా ఉండడంతో భక్తుల్లో ఆసక్తి పెరిగింది. డబ్బును లెక్కచేయకుండా దూర ప్రాంతాల్లో విడిది చేసినప్పటికి హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్ రాగానే గమనించిన భక్తులు టిక్కెట్ బుకింగ్ చేసుకున్నారు. గద్దెలపైన గగన స్థలంలో రెండు రౌండ్లు వేసేందుకు గాను టిక్కెట్లు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా మేడారం నుండి ములుగు జిల్లా కేంద్రానికి అక్కడి నుండి హన్మకొండకు ప్రయాణం చేస్తున్నారు. ధర ఎక్కువగా ఎన్నప్పటికి హెలికాప్టర్‌లో ప్రయాణం చేయాలని ఆసక్తి చూపుతున్నారు. గతంలో కంటే ఈ సారి హెలికాప్టర్ సేవలు బాగా వినియోగంలోకి వచ్చాయి.



# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

లోపాలు ఉంటే ఎవరైనా మా దృష్టికి తీసుకువస్తే సరిదిద్దుతామన్నారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షల నేపథ్యంలో పలు అంశాలను ఆయన సోమవారం 'వార్త'కు వివరించారు.

ఇంటర్ పరీక్షలు ఈనెల 28 నుంచి మార్చి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నాం. వృత్తివిద్య పరీక్షలు 16న ముగియనున్నాయి. కళాశాలలో వంద శాతం సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం చేశామం. నిమిషం నిబంధనలో ఎలాంటి మార్పులు లేవు. ఉదయం 9 గంటలకు నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తాం. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. దూరప్రాంతాల నుంచి పరీక్ష రాసే విద్యార్థులు ముందుగానే సెంటర్లకు చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలి.

### 144 సెక్షన్ అమలు..

కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలి. సెంటర్లలో తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యం కల్పిస్తున్నారు. విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా 53 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. 7 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 6 ప్రభుత్వ సెక్టార్ జూనియర్ కళాశాలలు, 40 ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాం. మొదటి సంవత్సరంలో 18,552 (జనరల్), 976 (వృత్తివిద్య), రెండో ఏడాది 18,361 (జనరల్), 948(వృత్తి విద్య) విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మొత్తం 38,837 విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్నీ ఏర్పాట్లు చేశాం.

### మాస్ కాపీయింగ్ జరగకుండా

మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. 53 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 53 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, 40 మంది అడిషనల్ సూపరింటెండెంట్(ప్రైవేట్), 10 మంది కస్టోడియన్స్, రెండు టీమ్‌లు ఫ్లైయింగ్ స్క్వాడ్, 4 టీమ్‌ల సిట్టింగ్ స్క్వాడ్, 975 మంది ఇన్విజిలేటర్స్, 53 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని డీఐఈఓ గోపాల్ తెలిపారు.

# తోటి మిత్రులకు అండగా నిలుస్తూ అందరికీ ఆదర్శంగా...

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

తమతోపాటు చదువుకున్న వారికే కాక తాము చదువుకున్న పాఠశాలలో విద్యను అభ్యసించిన వివిధ బ్యాచ్‌ల మిత్రులు ఆపదలో ఉంటే వారికి ఆపన్నహస్తాన్ని అందిస్తూ ఆర్థిక హార్దిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు. నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఇటీవలి స్వాన్( స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి) అనే సంస్థను స్థాపించి తమ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు అండగా ఉండేందుకు అన్ని బ్యాచ్‌ల వారిని సభ్యులుగా చేర్చుకుని అందరికీ అండగా ఉండదానికి నిలబడ్డారు. ఈ క్రమంలో ఇటీవలి గుండెపోటుతో అకాల మరణం చెందిన కక్కిరేణి గ్రామానికిచెల్ల నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అతిని భార్య 8 నెలల కుమార్తెకు సోమవారం 40 వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా ఎనుగులదోరి గ్రామానికి చెందిన పనస మల్లేశం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి రెండు కాళ్ళు విరిగిపోయాయి. అయనకు తోటి పాఠశాల మిత్రులు అంతా కలిసి 21 వేల రూపాయల నగదు, ఒక క్వింటా 50 కేజీలు బియ్యం అందజేశారు. అదేవిధంగా ఆటోలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురైన జల శివ కాలు విరగడంతో 2 నెలలుగా చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ తోటి విద్యార్థులే కాకుండా తమ పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి సహాయం అందజేయాలన్న సంకల్పంతో చేస్తున్న పనులు అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో స్వాన్ సభ్యులు మెరుగు శ్రవణ్, దామెర నవీన్, కన్నెబోయిన నరసింహా, గూడూరు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింగ్ రావు, రాజు, గోపి, జిల్లా మహేశ్, ఉదయ్, మామిడి సుధాకర్ రెడ్డి, మిరియాల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంత ఎత్తుకు ఎదిగిన మూలాలను మరువద్దు



ఘనంగా వీడ్కోలు సమావేశం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** విద్యార్థులు భవిష్యత్తులో సన్మార్గంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎంత ఎత్తుకు ఎదిగిన మూలాలను మరవద్దని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మండల కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్రకుమార్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, త్వరలో జరగబోవు ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలతో ఉత్తమమైన ఫలితాలతో ఉత్తీర్ణులు కావాలని, క్రమశిక్షణతో మంచి నడవడితో ఉండాలని ఆకాంక్షించారు. అనంతర o విద్యార్థులు తమ తమ నైపుణ్యాలతో నృత్య, నాటక ప్రదర్శనలతో అహుతులను అలరించారు. కార్యక్రమంలో కళాశాల వ్యవహర్త ముద్దం నరసింహా గౌడ్, కళాశాల యాజమాన్య బృందం, మాజీ జడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నాగరాజు, ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మాచారి, శబరినాథ్, నర్సింహ్మ, శ్వేత, స్రవంతి, గణేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం;



తిమ్మాపురం మహేందర్‌రెడ్డి

రామన్నపేట, ఫిబ్రవరి26 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతీ గ్రామాల్లో మౌళిక సదుపాయాలను సమకూర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎం.పి.టీ.సి తిమ్మాపురం మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో 3వ వార్డులో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపడుస్తున్న డ్రైనేజీ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుందని, ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయగా మరో రెండు గ్యారెంటీలైన 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే ఇచ్చిన హామీలన్నీ నెవేరనున్నాయని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పూర్తి విశ్వాసంతో కలిగి ఉన్నారని వివరించారు. అలాగే గ్రామానికి చెందిన ఆవనగంటి పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎం.పి.టీ.సి మహేందర్‌రెడ్డి పరామర్శించి 5000రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గోషిక కొండల్‌రెడ్డి, కణుతాల భాస్కర్‌రెడ్డి, దొమ్మాటి లింగారెడ్డి, ఎడ్ల సురేందర్‌రెడ్డి, నిమ్మల మధు, పోచబోయిన పరమేష్, గుంటోజు మధుచారి, ఆవనగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించిన చామల

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో టిపిసిసి ఉపాధ్య క్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను తీర్థ ప్రసాదాలను అందించి వేదాశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో రేగట్టె నవీన్ రెడ్డి, కట్ట సాయి, ఒంటెపాక శివకుమార్, మిరియాల సైదులు, వంటెపాక శివ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం చేరుకోవాలంటే సాధన ముఖ్యం: డిఇఓ నారాయణరెడ్డి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే కఠిన సాధన అవసరమని జిల్లా విద్యాధికారి డా॥కె.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్‌లోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం-ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చదువు, భవిష్యత్తు పట్ల విద్యార్థినీ, విద్యార్థులు తీసుకోవాల్సిన నిర్ణయాలు, జాగ్రత్తలపై అవగాహన కలిగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రేరణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే సరైన ఆలోచనతో సాధన ముఖ్యమని, ఇందుకోసం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది గొప్పవారి జీవితాలను గమనిస్తే చదువు, శిక్షణ, కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష ఒక ఇందనంగా ఉపకరించాయన్నారు. సామాజిక మాధ్యమాల వాడకం పెరిగినందున విద్యార్థులు వాటిపై మొగ్గు చూపి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దన్నారు. అవసరం మేరకే సామాజిక అంశాలను వినియోగించుకోవాలాన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డా॥పి.లక్ష్మణ్ జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలంటే



తీసుకునే నిర్ణయాలు, సాధనల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు తనదైన శైలిలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

# శ్రీ లింగ బసవేశ్వర స్వామికి వెండి గొడుగు బహుకరణ

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారికి పడమటి సోమారం గ్రామానికి చెందిన ఎన్ఎఫ్‌సి కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి-మహిపాల్‌గౌడ్ దంపతులు స్వామి వారికి సుమారు రూ.6 లక్షలతో తయారు చేసిన వెండి గొడుగును సోమవారం ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య, ఎండోమెంట్ అధికారి నరేందర్‌రెడ్డిలకు అందజేశారు. అనతంరం ఆలయ కమిటీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వ గోపాల్‌రెడ్డి, వంటల శ్రీశైలం, నడికుడి వెంకటేశం, బుర్రి శివలింగం, గోరికంటి సుజాత, ఎన్స్ అఫిషియో సభ్యులు రాంసింగ్, ఆలయ పూజారి పుణ్యాసింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆలేటి రామ కొండల్, ఆల్వ రామకృష్ణారెడ్డి, బద్దం అంజయ్య, తంతరపల్లి ప్రదీప్‌గౌడ్, సందిగారి చందు, మల్లేశం, గండు రాజు తదితరులున్నారు.

# ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం రాచకొండలోని హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో ఆధ్యాత్మికతను సంచరించుకుందని, చరిత్రాత్మకు నిలయంగా ఉందని ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. మార్చి 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ఉర్సు ఉత్సవాల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. రాచకొండ ప్రాంత ప్రకృతి అందాలు ఊటి అందాలను తలపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, జక్కిడి బాల్‌రెడ్డి, బాలు నాయక్, మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సింహా, ఎండి.నహీమ్ షరీఫ్, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, ముస్తాఫాఖాన్, సుర్కంటి జనార్ధన్‌రెడ్డి, పాశం రాములు, వృద్ధుల సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య, ఉప్పల రాజయ్య, ఉబ్బు రాచకొండ రవి నాయక్, జనగాం అంజయ్య, చిలివేరు గాలయ్య, జక్కిడి మల్లారెడ్డి, జక్కా భూషణ్, ఇమ్రాన్, భిక్షం, లాలు నాయక్, మహబూమియా, మసీదు చైర్మన్ ఎండి.యూసుఫ్, భూపని సంజీవ, ఏపూరి గోపాల్, కట్ట లింగయ్య, ఎట్టయ్య తదితరులున్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం బట్టుగూడెంలోని పాల్వాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాల్లో సోమవారం డిసిసి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, రామస్వామి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం - త్రిపురం అంజన్‌రెడ్డి

*గరిడేపల్లి,పిబ్రవరి 26 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు.మండలంలోని వెలిదండ గ్రామంలో సోమవారం ఆయన 10లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో ప్రధానంగా అంతర్గత రోడ్ల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలానికి రెండున్నర కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద మంజూరయిన నిధులతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మిస్తున్నట్లు తెలిపారు. రహదారుల విషయంలో మంత్రి ప్రత్యేక దృష్టి పెడతారని, దీనిలో భాగంగానే గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ మేకల



నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు చెనగాని సాంబయ్య, రాములు, నర్సింహరావు,సర్పంచు ఆదూరిపద్మకోటయ్య, చెనగాని మట్టయ్య, వీసాల వెంకటేశ్వర్లు, జనం కోటేశ్వరరావు, ఉపసర్పంచు జగన్, వల్లపుదాసు రాజు, ఎంపిటిసిలు సందీప్,పరమేష్, వీసాల నాగరాజు, చెనగాని వెంకన్న, బెల్లంకొండ మోహనరంగా, గుండు ఓంకార్, కిరణ్, నరహరి, సైదులు, రవి, సైదులు, లుకాస్, కనకయ్య, రామారావు, తిరపయ్య, శేఖర్, పీటర్, వినయ్, లక్ష్మయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజరాజేశ్వరీ కల్యాణ మహోత్సవం

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలో చెరువు కట్ట వద్ద గల శ్రీ భకా_్తంజ నేయరాజరాజేశ్వర దేవాలయంలో సోమవారం రాజ రాజేశ్వరీ స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# అభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి : ఎంపిపి తాడూరి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నామని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామాల్లో అధికారులే ప్రత్యేక చొరవతో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్యలను అదిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, తహశీల్దార్ హరిక్రిష్ణ, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం కానుగు శ్రీను-అంజమ్మ దంపతులు శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. ఈ కార ్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, మధు, మారగోని శ్రీనివాసులుగౌడ్, నర్సింహా, సాయి, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ, శివ స్వాములు తదితరులున్నారు.

# ఈ నెల 29న హుండీల లెక్కింపు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

పరమేశ్వరుని పుణ్యక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను ఈ నెల 29న ఆలయ మహామండపంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.

# ఆర్టీఐ కార్యకర్త కుమార్ యాదవ్‌కు ఘన సన్మానం

-మెరుగైన సమాజం కోసం కృషి చేయాలి..

-ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు

-పాల్గొన్న ఎంపిడిఓ శ్యాంసుందర్, తాసీల్దార్ రవికుమార్



మల్హర్‌రావు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్ సామాజిక కార్యకర్తగా, సీనియర్ జర్నలిస్టుగా తనవంతుగా చేస్తున్న సేవలకుగాను, అలాగే కాటారం సబ్ డివిజన్(ఆర్టీఐ) సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కన్వీనర్‌గా ఎన్నికై ఇటీవల హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి హ్యూమాన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఆర్టీఐ ఉద్యమకారుల వర్క్‌షాపును విజయవంతంగా ముగించుకొని రెండు రోజులు శిక్షణ పొంది ఆర్టీఐ సక్సెస్ స్టోరీలు ప్రదర్శించిన నేపథ్యంలో రాష్ట్రస్థాయి సర్టిఫికేట్ పొందిన సందర్భంగా సోమవారం ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు అధ్యక్షతన స్పెషల్ అధికారి అవినాష్, ఎంపిడిఓ శ్యాంసుందర్, తాసీల్దార్ రవికుమార్, పిఆర్ ఏఈ అశోక్, నాయబ్ తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ విక్రమ్, మిషన్ భగీరథ ఏఈ హరితలు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వల్లెంకుంట ఎంపిటీసీ ఏనుగు నాగరాణి, పంచాయతీ కార్యదర్శులు నరేష్, ప్రసాద్, ప్రవీణ్, శేఖర్, రాజు, చరణ్, రమేష్, సతీష్, కుమారస్వామి, శివ, సమ్మరాజు, సరిత, భాస్కర్ పాల్గొన్నారు.




## పేద కుటుంబాలకు అండగా జయశంకర్ ఫౌండేషన్

కాళేశ్వరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన పట్టి మల్లేష్ కుటుంబంపై కొన్ని నెలల క్రితం భూతగాదాలా విషయంలో గొడవ జరగగా పట్టి మల్లేష్ మరణించిన విషయం విధితమే. కాగా అతని భార్య, వారి కుమారుడు తీవ్ర గాయాలు కాగా వారిని వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేపించగా హరీష్‌కు మెరుగైన చికిత్స కోసం డబ్బులు అవసరం కాగా మల్లేష్ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ.3000/-ఆర్థిక సహాయం చేసి భరోసా కల్పించారు. యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, బల్ల సంపత్, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు చిరస్మరణీయుడు

-జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడంపై హర్షం

-యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహూల్

మల్హర్‌రావు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మారు మూల ప్రాంతమైన మంథని గడ్డమీద పుట్టి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్‌గా ఎళ్లవేళలా ఈప్రాంతం ప్రజల కోసం పరితపించిన మహ నాయకుడు శ్రీపాదరావు అని, ఆనాటి పరిస్థితుల్లో సైతం ప్రజా సేవలో భాగంగా మారు మూల ప్రాంతాలకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసు కుంటూ పరిష్కరించే క్రమంలో నక్సల్స్ చేతిలో ప్రాణాలు కోల్పొయి ఈప్రాంత ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన నాయకుడి యొక్క జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహూల్ అన్నారు. అందుకుగాను మంథని ప్రాంత ప్రజల తరపున ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పల్లెల అభివృద్ధి శ్రీధర్‌బాబుతోనే సాధ్యం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య

-రుద్రారంలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

మల్హర్‌రావు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో అభివృద్ధి పరంగా మహర్ధశ ప్రారంభమైందని వైస్ ఎంపిపి బడితెల స్వరూప-రాజయ్య అన్నారు. కొయ్యూర్ నుండి రుద్రారం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.20కోట్లతో ప్రధాన రహదారి ఎంతో సుందరంగా విశాలంగా తయారవుతుందని, అదేవిధంగా గ్రామ అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం పల్లెపల్లెకు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రుద్రారం గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ సంగెం రమేష్, గుత్తేదారు కటకం శ్రీను, సంగెం సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు మొతుకు మహేష్, భీముని పద్మ, టెకం రవళి, గాదె సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారిని దర్శించుకున్న ఐటీ మంత్రి మాతృమూర్తి

కాళేశ్వరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాతృమూర్తి దుద్దిళ్ల జయమ్మ దర్శి:చుకున్నారు. ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజల కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మెంగాని అశోక్, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గందెసిరి సత్యనారాయణ, మాచర్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాం

-ప్రత్యేక నిధుల కోసం కలెక్టర్‌కు నివేదిక

కాళేశ్వరం(మహదేవపూర్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రానున్న వేసవిలో మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నిధుల మంజూరు కోసం జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు అన్నారు. సోమవారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఎంపిపి రాణిబాయి అధ్యక్షతన జరిగిన వేసవి నీటి ఎద్దడి నివారణ కార్యక్రమం గురించి ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక సమావేశంలో మండలంలోని ఏన్కపల్లి, కిష్టరావుపేట, సూరారం, చంద్రుపల్లి గ్రామాల్లో నూతన బోర్లు వేయుటకు తీర్మాణం చేశామని, మండలంలోని 62చేతి పంపుల మరమ్మతులు చేయుటకు, గ్రామ పంచాయతీ గల మోటార్లకు




మరమ్మతులకు నిధులను మంజూరు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌ను కోరుతూ తీర్మాణం చేసినట్లు తెలిపారు. మండలంలో 18మంది ప్రత్యేక అధికారులు ఉండగా ముగ్గురు మాత్రమే సమావేశానికి హాజరు అయ్యారని, 15మంది ప్రత్యేక అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ తీర్మాణం చేశారు.

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపిపి

మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహరావుకు భారత రత్న చ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. సమావేశంలో జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిటీసీలు సుధాకర్, దుర్గయ్య, ఎంపిఓ ప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినయ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

మహాముత్తారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన పిలుమరి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం మృతుని కుటుంబ సభ్యులను రాష్ట్ర క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి పరామర్శించారు. మృతుడు రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామోజీ, గ్రామశాఖ అధ్యక్షుడు అటెంటన వెంకటయ్య, దుర్గం సడవలి, జనగాం అజయ్, తదితరులు ఉన్నారు.



# ఎర్రగట్టు వెంకన్న కుర్చీ కోసం కొట్లాట

**-వడ్డీ కాసుల వాడికి**

**కాసులు కావాలా?**

**-కుంటుపడుతున్న అభివృద్ధి పనులు**

**-చోద్యం చూస్తున్న ఎమ్మెల్యే**

హసన్ పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల కేంద్రంలోని శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముంచుకొస్తున్నప్పటికీ ఆలయ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయకపోవడం వలన భక్తుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. బిఆర్ఎస్ పాలనలో ఆనవాయితీ ప్రకారం హసన్ పర్తి, భీమారం గ్రామాలకు చెందిన వ్యక్తులు అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా వ్యవహరించారు. అదే పద్ధతిలో ఇప్పుడు హసన్ పర్తి గ్రామానికి చెందిన వ్యక్తి చైర్మన్‌గా నియమించబడాలి. కానీ ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే ఎవరిని నియమించకపోవడంతో



కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నెలకొంది. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు ఒకవైపు తమకు కేటాయించాలని ఎమ్మెల్యే వద్ద అనేక రోజులుగా మొరపెట్టుకుంటున్నప్పటికీ వారి మరణం పట్టించుకోకపోవడం అనుమానాలకు దారితీస్తుంది. అంతేకాకుండా మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల ముందు పార్టీలో చేరిన వ్యక్తులను ప్రోత్సహిస్తూ వారికి చైర్మన్ గిరి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనితో రెండు గ్రూపుల మధ్య తీవ్రమైన పోటీ నెలకొనడంతో ఎమ్మెల్యే సైతం మౌనం వహించినట్లు తెలుస్తుంది. వడ్డీ కాసుల వాడి కుర్చీ పట్టిగనే వస్తుందా అన్నట్లుగా వేచి చూసే ధోరణిని స్థానిక ఎమ్మెల్యే ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు సైతం విస్తరిస్తున్నాయి. రానున్న హోలీ పండుగతో మొదలుకానున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ప్రాంగణంఓ ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోవడంతో భక్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. రాజకీయ కొట్లాటలో దేవుడిని సైతం రోడ్డుపైకి లాగడం బాధాకరమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఎలాంటి పనులను చేపట్టకుండా కుర్చీ కోసం కొట్టాడడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఇరువర్గాలను సమన్వయపరిచి అర్హులైన వ్యకుత్లను నియమించి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.

# నేటి నుండి మారాయిగూడెం జాతర ప్రారంభం

**-ఐదు రోజులు అంగరంగ**

**వైభవంగా జరగనున్న మహాఘట్టం**

**-అధిక సంఖ్యలో భక్తులు**

**హాజరయ్యేందుకు విస్తృతప్రచారం**

**-భక్తుల సౌకర్యాలకై ఏర్పాట్లు పూర్తి**

**-భారీగా తరలి రానున్న ఇతర**

**ర్రాషాల భక్తులు, ప్రముఖులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మినీ మేడారంగా భాసిల్లుతున్న దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో గల ఆదివాసీ గిరిపుత్రుల ఆరాధ్యదైవం, కోరిన కోరికలు తీర్చే మహాతల్లి, భక్తుల కొంగు బంగారమైన శ్రీసమ్మక్కసారలమ్మల జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. ఆదివాసీల ఇలవేల్పు దేవతలైన ఈ అమ్మవారి జాతర వేడుకల్లో మండలానికి చెందిన భక్తులే కాక ఇతర రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి సైతం భక్తులు వచ్చి మొక్కులు సమర్పించుకోనున్నారు.



సమ్మక్క సారలమ్మల భక్తులందరికి మేడారం జాతర విషయం తెలిసేలా శ్రీసమ్మక్క -సారలమ్మ జాతర నిర్వహణ కమిటీ ఆటోలలో మైక్‌ల ద్వారా, వివిధ బాషల్లో వాల్‌పోస్టర్‌ల ద్వారా విస్తృతం ప్రచారం చేపట్టారు. దేవరబాలలుగా సోడి శాంతమ్మ, సోడి అచ్చమ్మలు జాతర విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మంగళవారం మండమేలుగుట ఘట్టం ద్వారా జాతర ప్రారంభం కానుంది. మరుసటి రోజైన ఈ నెల 28వ తేదీన ఒక్కపొద్దు రాత్రి గంటలకు దేవత నిశానులు, సారలమ్మ గద్దెలపైకి చేరుకుంటారని, 29వ తేదీ నిండు జాతర మధ్యాహ్నం 12 గంటలకు వన దేవత గుడికి వస్తుందని, సాయంత్రం 4 గంటలకు తల్లి దేవత గుట్ట నుండి గుడికి వస్తుందని తెలియజేశారు. మార్చి 1వ తేదీన శంకు పండుగ ఘట్టమని, భక్తులందరికి దేవ,దేవతల దర్శనం భాగ్యం కలుగునని, మార్చి 2వ తేదీన వన దేవతలు తిరిగి గమ్యస్థానాలకు చేరుతారని వివరించారు. కావున అమ్మవార్లను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుండి భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని జాతర కమిటీ, అధికార యంత్రాంగం సమన్వయంతో శ్రీసమ్మక్క సారక్క దేవస్థాన ఆవరణంలో చలువ పందిళ్ళు, గద్దెలకు రంగులు, త్రాగునీరు, సాగునీరు, బస చేయుటకు గాను ప్రత్యేక స్థలం తదితర వసతులను కల్పించనున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా పటిష్ట చర్యలను చేపట్టనున్నారు. ముఖ్యంగా జాతర సందర్భంగా ఆదిమ జాతుల సాంస్కృతిక నృత్యాలతో గిరిబిడ్డలు భక్తులకు పరవశింపజేస్తారు. పచ్చని వాతావరణంలో ఆదివాసీల ఉత్సాహభరిత నృత్యాల నడుమ కోలాహలంగా జరిగే అమ్మవారి జాతరలో పాల్గొనేందుకు భక్తులు మక్కువ చూపుతారు. అదేవిధంగా కోరిన కోరికలు తీర్చే అమ్మవార్ల వద్దకు అనేకమంది ప్రముఖులు, ప్రభుత్వ, రాజకీయ ప్రముఖులు సైతం పాల్గొని మొక్కులు సమర్పించుకోనున్నారు. వీరి రాక కొరకు పోలీసులు బందోబస్తును సైతం ఏర్పాటు చేశారు.

# పరిశోధనలో తెలుగు ఆచార్యుల కృషి స్ఫూర్తిదాయకం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

పరిశోధనలో తెలుగు ఆచార్యుల కృషి స్ఫూర్తిదాయకం అని కేయూ పూర్వపు ఉపకులపతి ఆచార్య వి.గోపాలరెడ్డి అన్నారు. 1967నుంచి నేటి వరకు కేయూ తెలుగు విభాగం ఆచార్యుల పరిశోధన కృషి సాహితీ ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుందని కేయూ పూర్వ వైస్‌ఛాన్సలర్ ప్రొ.వి.గోపాల్‌రెడ్డి అన్నారు. కేయూ తెలుగు విభాగం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సౌజన్యంతో సోమవారం కేయూ సెనెట్ హాల్‌లో సదస్సు సంచాలకులు ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన జరిగిన కేయూ తెలుగు ఆచార్యుల సాహిత్య సేవ అనే అంశంపై రెండురోజుల యుజీసీ జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగు విభాగం పూర్వ ఆచార్యులు ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతను కలిగి




సాహిత్యంలోని అనేక ప్రక్రియల్లో రచనలు చేసి తెలుగు వాఙ్మయ ప్రపంచంలో కేయూ తెలుగు విభాగాన్ని సుసంపన్నం చేశారని తెలిపారు. సదస్సు ప్రారంభకులు ఆచార్య సుప్రసన్నాచార్య మాట్లాడుతూ సాహిత్యాన్ని కొత్తకోణంలో వీక్షించి సమాజ చైతన్యానికి దోహదపడాలని కేయూ తెలుగు విభాగం నుంచి ప్రతీ సంవత్సరం విమర్శిని అనే పరిశోధన సంచికను వెలువరించామని అన్నారు. సదస్సులో కీలకోపన్యాసం చేసిన ఆచార్య కాత్యాయని విద్మహే, ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య, ప్రొ.ఏటూరు జ్యోతి, డా.గంగు కిషన్‌ప్రసాద్, సంగసభట్ల నర్సయ్య పాల్గొన్నారు. అనంతరం కేతవరపు రామకోటిశాస్త్రి, అమరేశం, రాజేశ్వర శర్మ, కోవెల సుప్రసన్నాచార్య, పేర్వారం జగన్నాథం కవిత్వం, విమర్శ, పరిశోధనపై పలువురు పత్ర సమర్పణ చేశారు. కార్యక్రమంలో డా.మంథని శంకర్, డాక్టర్ చిర్రరాజు, చింతం ప్రవీణ్, డా.ఆగపాటి రాజ్‌కుమారన, డా.అన్నపూర్ణ, డా.కర్రె సదాశివ్ విద్యార్థులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.




## కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న జయ పోలిటెక్నిక్ కాలేజ్ అడ్మనిస్ట్రేటివ్ జయంతి వాసుదేవ రెడ్డి పదవ తరగతి విద్యార్థినీలకు పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనితా దేవి, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో ఇటీవల మరణించిన సుంకనపల్లి దుర్గయ్య కుటుంబాన్ని ఇంద్రనగర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ పరామిర్శంచి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు సందేలా నరేష్, సందేలా సుదర్శన్, దాసారపు చిరంజీవి, మహమ్మద్ అజరుద్దీన్, కడారి సందీప్, సాత్తూరి నరేష్, సాత్తూరి సురేష్, బొంకురి ప్రవీణ్, కడారి సురేందర్, కడారి రంజిత్‌కుమార్, మిట్టపల్లి దినేష్, సాత్తూరి కిరణ్, తాడూరి కుమారస్వామి, కడారి సురేష్, తాడూరి కిట్టు, నక్క రాజేందర్, గంజి పుష్ప, సాంబమూర్తి, సుంకనపల్లి పొచెంద్రం తదితరులు పాల్గొన్నారు.

## 28న జాతీయ సైన్స్ దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకుని విషయ నిపుణులచే ఉపన్యాస కార్యక్రమం రీసెర్చ్ ఎంక్వయిరీ, అండ్ సైంటిఫిక్ టెంపర్ అనే అంశంపై విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో 28 బుధవారం ఉదయం 9.30గంటలకు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య తాటికొండ రమేష్ హాజరవుతారని, ప్రధాన వక్తగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు, సైన్స్ ప్రమోటర్ టి.రమేష్ కీలక ఉపన్యాసం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రేషన్‌బియ్యం పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలో పెద్దకమలాపురం గ్రామంలో ఒక ఇంట్లో అక్రమంగా దాచి ఉంచిన మూడు క్వింటాల రేషన్‌బియ్యాన్ని దుమ్ముగూడెం పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రతన్‌బిశ్వాల్ అనే వ్యక్తి రేషన్‌బియ్యాన్ని సేకరించి పెదకమలాపురంలో దాచి ఉంచాడనే సమాచారం మేరకు దుమ్ముగూడెం సీఐ అశోక్ ఆదేశాలతో ఎస్సై కేశవరావు దాడి చేసి పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్‌బియ్యాన్ని దుమ్ముగూడెం రేషన్‌షాపుకు తరలించారు. సంబంధిత విషయమై సివిల్‌సప్లై అదికారులకు సమాచారం అందించి రేషన్‌బియ్యాన్ని అప్పగించారు. దీంతో సివిల్‌సప్లై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దుబ్బమయం .. ఆ రోడ్డు నిర్మాణం..

**నిధులను కొల్లగొట్టిన అడ్డగోలు పనులు**

**-ఊరట్టం కాజ్వే ఎంత బాగుందో తెలుసుకోండి**

**-రోడ్డు పనులను పరిశీలించని అధికారుల వ్యవహారం**

**-ఊరట్టం నుండి కాల్వపెల్లికి వేసిన రోడ్డు దుస్థితి**



మేడారం, ప్రభాతవార్త :

రోడ్డుంతా దుబ్బమయంగా మారింది. జాతరకు వచ్చిన వాహనాలు పోతుంటే దుమ్ములేస్తుంది. ఇదేమిటి ఇంత ఘోరంగా జాతర రోడ్డు చేశారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఊరట్టం నుండి పొలాల మీదుగా మొరం రోడ్డును వేశారు. అడవిలో తవ్విన మొరం అయితే ఫ్రీ ఫీజు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. చేతివాటాన్ని ప్రదర్శించిన కాంట్రాక్టర్ పొలాల్లో మట్టిని తవ్వి తన కక్కుర్తి బుద్ధిని చూపించుకున్నాడని విమర్శలు వస్తున్నాయి. భూపాలపల్లి ప్రాంతంలోని కాటారం, మహదేవపురం, దూర గ్రామాల ప్రజలు ఎడ్లబండ్లలో జాతరకు వస్తుంటారు. కాల్వపెల్లి మీదుగా ఊరి వెనుక ఏర్పాటు చేసిన రోడ్డు నుండి ఊరట్టం ఊరి చివరి వరకు రోడ్డుకు కలుస్తుంది. ఈ రోడ్డుకు మొరం పోసి రోలర్‌తో చేయకుండా వదిలి వేశారు. రోడ్డు పనులను తనిఖీ చేయాల్సిన అదికారులు ఇటువైపుగా కన్నెత్తి చూడలేదు. జాతర హడావుడిలో మరిచిపోయారు. ఊరట్టం సమీపంలో జంపన్నవాగుపై నిర్మించిన కాజ్వే నిర్మాణం చాలా బాగుందని భక్తులు అంటున్నారు. గతంలో కంటే ఈ సారి నిర్మించిన కాజ్వే పనులు నాణ్యతగా చేసి భక్తులకు రవాణా కల్పించారు. అధికారుల పరిశీలన కాంట్రాక్టర్ దగ్గర ఉండి పనులను మన్నికగా చేయడం మూలంగా కాజ్వే నిర్మాణం పనులు బాగున్నాయని అంటున్నారు. ఇదే రూపంలో ఊరట్టం నుండి కాల్వపల్లి వరకు భక్తుల రవాణా కోసం రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికి నాసిరకంగా చేసి వదిలివేశారు. లక్షలాది రూపాయలను ఐటిడిఏ ద్వారా వెచ్చించారు. పనుల సమయంలో అధికారులు లేకపోవడం అదనుగా చూసిన కాంట్రాక్టర్ మామూలుగా పనులు చేసి చేతులెత్తేశారు. రోడ్డు పనుల పేరుతో లక్షలాది రూపాయలను దుర్వినియోగం చేశారని ఆరోపణలు వస్తున్నాయి. జాతరకు వచ్చే ఎండ్లబండ్లలో భక్తులు వస్తుండగా దుమ్ములేసి కండ్లలో పడి భక్తులు ఇబ్బందులు పడ్డారు. అంతేకాకుండా ముందు వెళ్తున్న ఎడ్లబండ్లకు దుమ్ము లేవడం వలన వెనుక వస్తున్న ఎడ్లబండ్లు కనిపించకపోవడంతో అవస్థలు పడాల్సి వచ్చింది.

# కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేకవిధానాలపై తిరుగుబాటు చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి, జంపాల రవీందర్




ములుగు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలో కనీస మద్ధతు ధర కోసం రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్ధతుగా సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగ వ్యతిరేక చట్టాలను రద్దు చేయడం కోసం జరిగిన పోరాటంలో 1000 మంది రైతులు అమరత్వం పొందారని, ఐనప్పటికీ పోరాటం విడువలేదని, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి దేశ రైతాంగానికి క్షమాపణలు చెప్పి చట్టాలను రద్దు చేస్తూ 6 నెలల గడువు ఇవ్వండని కనీస మద్ధతు ధరకు చట్టం చేస్తామని పట్టించుకోలేదని తెలిపారు. దీనితో మళ్లీ పోరాటం చేస్తుండగా మరొక యువ రైతు ప్రాణాలు కోల్పోయాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా కనీస మద్ధతు ధరకు చట్టం తీసుకురావాలని రవీందర్ డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలో సైతం రైతాంగం సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల రాజు, బండి నరసయ్య, అమ్జద్ పాషా, ఇంజం కొమురయ్య, శ్యాం సుందర్, నటరాజ్, రమేష్, రాకేష్, రైతు సంఘం నాయకులు మహేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

## ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోరిక జయరాం

## ప్రధాన కార్యదర్శి పోరిక సునీల్ నాయక్



ములుగు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :

బంజారుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి, మహాభోగ్ భండారో అన్నదానం కార్యక్రమం వేడుకలు ఈ నెల 29న ములుగు జిల్లా కేంద్రం శ్రీనివాస్ కాలనిలోని సేవాలాల్ గుడి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోరిక జయరాం నాయక్, ప్రధాన కార్యదర్శి పోరిక సునీల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. ఈ జయంతి కార్యక్రమానికి జిల్లాలోని యావత్ బంజారా కులస్తులు, అన్ని కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ పథకం కింద మిర్యాలగూడ రైల్వేస్టేషన్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ అమృత్ భారత పథకం కింద మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎంపిక చేయడం పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అమృత్ భారత్ పథకం కింద ఎంపికైన రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నుండి నిత్యం 3వేల మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని, స్టేషన్‌కి వచ్చి పోయే ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్డు వెడల్పు, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం తదితర అభివృద్ధి పనులు చేపట్టం సంతోషదాయమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రైల్వే స్టేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త



# గుర్రంపేట మేడారం జాతర

**హుండీ ఆదాయం రూ. 2,19,331 లు**

వెంకటాపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండలంలోని గుర్రంపేట శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు హుండీలో వేసిన కానుకలను సోమవారం చైర్మన్ సారంగపాణి ఆధ్వర్యంలో లెక్కించారు. సమ్మక్క హుండీ లో రూ. 95, 863 లు, సారలమ్మ హుండీలో రూ. 82,092 లు, గోవిందరాజులు హుండీలో రూ. 3,222 లు, పగిడిద్ద రాజులు హుండీలో రూ. 2,774 లు, లక్ష్మీదేవర హుండీలో రూ. 35,380 లు రాగా మొత్తం రూ. 2,19,331 లు హుండీ ఆదాయం వచ్చింది. ఈ హుండీ లెక్కింపులో గిరిజన పూజారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన మోహిని భస్మాసుర నృత్యనాటక ప్రదర్శన

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోహినీ భసా స్మసుర నృత్యనాటక ప్రదర్శన భక్తులను అలరించింది. ఈ ప్రదర్శనకు పెద్ద ఎత్తున కళాభిమానులు, భక్త మహాజనులు, ప్రజలు విచ్చేసి కళాప్రదర్శనను వీక్షించి ఆనందించారు. కళ కళ కోసం కాదు ప్రజలకోసం అనే నానుడిని నిజం చేస్తూ ప్రజలను తమ కళాప్రదర్శనలతో ఆకట్టుకొని ఆబ్బురపరిచిన దొంతగాని కళాబృందాన్ని ప్రజలు అభినందించారు. అనంతరం ఆలయ ఈవో గు జ్జుల కొండారెడ్డి కళాకారుడు దొంతగాని సత్యనారాయణను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జొన్నలగడ్డ గోవిందు, వెంకటేశ్వర్లు, భద్రాచలం, నాంజి, సుధీర్, అఖిల, సుకన్య, శ్వేత, రేణుక, మురళి, శ్రీహరి, నాయుడు తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ సహకారంతో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

పాలకీడు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

రా ష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పాలకీడు మండలంలో అభివృద్ధి పనులకు రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, జడ్‌పిటిసి బుజ్జి మోతీలాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్‌వి.సుబ్బారావులు అన్నారు. సోమవారం మండలంలోనిజాన్‌పహాడ్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి మంజూరైన రూ.25లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేయూతతో పాలకీడు మండలంలో శరవేగంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మండల సర్వతోముఖాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, నాయకులు నరసింహారావు, జ్యోతి, కూరపాటి శ్రీను, నాగయ్య, శ్రీను, శ్రీకాంత్, శేషు, సైదులు, రామకృష్ణరాజు, సీతయ్య, స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

## 28న జరుగనున్న విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయండి

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టి ఆద్వర్యంలో నిర్వహించనున్న విజయసంకల్పయాత్రలో అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టి విజయ సంకల్ప యాత్ర ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి దొంగల సత్యనారాయణ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టి కార్యాలయంలో మండల అద్యక్షులు జశ్వంత్ ఠాకూర్ అద్యక్షతన ఏర్పాటు చేసిన పార్టి సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. భారతీయ జనతాపార్టి చేపట్టిన విజయసంకత్ప యాత్రలో భాగంగా ఈనెల28న ఉదయం 10గం.లకు మండల కేంద్రానికి చేరుకుంటుందని, మండల పరిధిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తోడేటి నాగరాజు, జిల్లా నాయకులు అజ్మీర రాము, జంపాలశ్రీను, మండల నాయకులు వెంగలి బుచ్చిబాబు, దేవా, గణేష్, నరేష్, చిరంజీవి, వీరస్వామి, వీర్యానాయక్, పిచ్చయ్య, హరి, తదితరులున్నారు.

## మంచినీటిని సరఫరా చేయాలి

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*



మండల పరిధి పుల్లూరు పంచాయితీ సూర్యతండా గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిసమస్యను తీర్చి నీటిని సరఫరా చేయలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంచినీటిని సరఫరా చేయాలని గిరిజనులు సోమవారం ఖాళీబిందేలతో రోడ్‌పై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా ఆయన పాల్గొని మాట్లాడుతు మంచినీరు గతమూడు రోజులుగా గ్రామంలో సరఫరా లేక గిరిజనులు అవస్థలు పడుతున్నా సంబందిత అధికారులు ఛోద్యం చూస్తున్నారని విమర్శించారు. వేసవికాలం ప్రారంభం కానున్నదని మంచినీటి ఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 20కుటుంబాలు నీటి సరఫరా లేక అవస్థలు పడుతున్నామని, అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని మహిళలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు యుద్దప్రాతిపదికన చర్యలు చేపట్టి మంచినీటిని అందించాలని లేనియెడలా దశలవారిగా ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అజ్మీరశ్రీను, రమేష్, సాయి, నరేష్, ప్రవీణ్, రాందాస్, సీతా, మంజుల, హరిలక్ష్మీ, బాస్, వినోద్, కాంతి, భీమ్లా, నీలా, మంగ్యి, తదితరులున్నారు.

## యాదవులను బిసి ఏ లో చేర్చాలి

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యాదవులను బిసి ఏ లో చేర్చాలని అందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజుయాదవ్ డిమాండ్ చేశారు. సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ఈసందర్బంగా మాట్లాడుతు సమాజికంగా, రాజకీయంగా, ఆర్ధికంగా యాదవులు వెనకబాటుతనంలో ఉన్నారన్నారని, గొర్రెలు, మేకలు పెంపకదారులు దినసరి వేతనకార్మకులుగా జీవనం కొనసాగిస్తు ఆర్ధికంగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. సరియైన రిజర్వేషన్లు లేక, మరీ ఏజన్సి ప్రాంతాలలో రిజర్వేషన్ లేక ప్రభుత్వ ఉద్యోగాలు అందక నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారన్నారు. . ప్రస్తుతం ఉన్న బిజి డి కేటగిరి నుండి యాదవులను బిసి ఏ కేటగిరిలోకి మార్చి ప్రభుత్వం యాదవులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం ముఖ్య నాయకులు, తదితరులున్నారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

*చంద్రుగొండ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*

సిద్దిపేట మండలం బక్రీచెప్పాలా గ్రామంలో మహ్మాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయండి సరికాదని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, పసుమర్తి శేషగిరిరావు, సంకా శంకర్, కొదుమూరి జనార్థన్, దూపుకుంట్ల రామారావు, సంకా కృపాకర్‌లు అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మాగాంధీ శాంతి మార్గంలో ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చాని, వారిని ఆదర్శంగా తీసుకొని ఎన్నో దేశాలలో చాలా మంది నాయకులు వారి హక్కులను సాధించుకున్నారని ఆదేవిధంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సాధించుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

## శ్రీసంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంతు సేవాలాల్ మహరాజ్ జయంతి ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల పరిషత్ అద్యక్షులు బట్టు నాగరాజు కోరారు. సోమవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు శ్రీసంతుసేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఈనెల27న ఇల్లందు పట్టణంలో నిర్వహించనున్న జయంతి ముగింపు కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధిగా పాల్గొనున్నారని, బంజార ప్రజలు, యువత, కాంగ్రేస్‌పార్టి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బంజారా నాయకులు జాటోత్ రమేష్, బాణోత్ కిషన్, మాళోత్ శంకర్, ధరావత్



## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:*

స్థానిక సిహెచ్‌సి ఆసుపత్రిలో పనిచేస్తున్న సాయినాధ్ ఏజన్సి ఐట్‌సోర్సి ంగ్ వర్కర్స్‌కి గత ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో కార్మికులు సోమవారం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతు ప్రభుత్వ లక్ష్యమే ద్యేయంగా సిబ్బందితో పాటు ఐట్‌సోర్సి ంగ్ సిబ్బంది రాత్రి, పగలు విధులు నిర్వహిస్తున్నారని, వేతనాలు అందక ఆరు నెలలుగా కుటుంబాలు ఆర్ధికంగా ఎంతో అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా ఐట్‌సోర్సి ంగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐట్‌సోర్సి ంగ్ కార్మికులు దేవరాజ్, నరేష్, రమేష్, గోరిబాయి, విజయలక్ష్మీ, వీరేందర్, వినోద్, సింధు, ఎల్లయ్య, కళ, ఉమా, జాన్‌బి, తదితరులున్నారు.



## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఐటిడిఏ పీవో బధిలీని నిలిపివేయాలంటూ రాస్తారోకో, ర్యాలీ

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*



స్థానిక ఐటిడిఏ పీవో అంకిత్ బధిలీని నిలిపివేయాలంటూ నాయకపోడు, తుండుం దెబ్బ మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ మహిళలు మా పీవో మాకే కావాలి, పీవో బధిలీని రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి మరియు గిరిజనుల సంక్షేమం కోసం నిత్యం పాటు పడే వ్యక్తి పివో అంకిత్ అని, అలాంటి వ్యక్తిని ప్రభుత్వం అకారణంగా



బధీలీ చేయడం బాధాకరమన్నారు. వెంటనే మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ స్పందించి పీవో బధిలీని నిలిపివేయాలన్నారు. అనంతరం ఐటిడిఏ ఏపివో వినిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షులు బడే సులోచన, ప్రధాన కార్యదర్శి శమంతకమణి, ఆదివాసీ గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## బురదమయంగా దర్శనమిస్తున్న ప్రధాన రహదారి

### పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*



మండల కేంద్రం లోని రామన్నగూడెం రోడ్డు ప్రధాన రహదారిపై సాయి బాబా ఆలయం సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజై ప్రధాన రహదారి మొత్తం బురదమయంగా మారి దర్శనమిస్తుంది. గత 15 రోజులుగా పైప్ లైన్ లీకేజీతో నీరు వృధాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి మురద మయంగా మారడంతో వాహనదారులకు మరియు పాదాచారులకు సమీప జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల రాకపోకలకు కష్టతరంగా మారింది. మండల కేంద్రంలో పలు చోట్ల మిషన్ భగీరథ నీళ్లు వృధాగా పోతున్నాయని పలువురు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, స్పెషల్ డ్రైవ్ ప్రోగామ్‌లో తప్ప మిగతా రోజుల్లో పట్టించుకున్న పాపాన పోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

# ఎర్రబంగారంతో ఏనుమాముల కళకళ



**కలెక్టరేట్(మట్టెవాడ),ప్రభాతవార్త :**
వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్లోని ఎర్రబంగారంతో మిర్చి యార్డు నిండి కళకలాడింది. ఆసియా ఖండంలోని అతిపెద్ద మార్కెట్గా వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పేరున్న మార్కెట్. సెలవుదినాలు ముగించుకుని సోమవారం భారీ సంఖ్యలో మిర్చిబస్తాలు రావడంతో మిర్చి యార్డు మిర్చితో నిండిపోయింది. కానీ అన్నదాతలు చెమటోడ్చి అప్పులు తెచ్చి మరీ పెట్టుబడులు పెట్టి పండించిన మిర్చి పండించారు. అన్ని జిల్లాల కంటే ఎక్కువగా వరంగల్ జిల్లాలోనే అన్నదాతలు మిర్చి పండిస్తారు. మిర్చి ఎక్కువగా దొరికే జిల్లా ఏదైనా ఉందంటే అది వరంగల్ జిల్లాగా చెబుతుంటారు. అలాంటి వరంగల్ జిల్లాలో అన్నదాతలు పండించిన ఎర్ర బంగారానికి సరైన మద్దతు ధర లేక అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో అయోమయంలో కుంగిపోతున్నారు. కాయకష్టం చేసి అప్పులు తెచ్చి మరీ మిర్చి పండించామని పండించిన మిర్చిధరకు పెట్టుబడి కూడా రాక ఏం చేయాలో తెలియడం లేదని మార్కెట్నుంచి వచ్చిన అన్నదాతలు చెబుతున్నారు. కాయకష్టం చేసి అప్పులు తెచ్చి మరీ పండించినా పంటకు మద్దతు ధర కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నలతో చెలగాటమాడుతున్నదని, వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి అన్నదాతలకు అన్నదాతలు పండించిన మిర్చి పంటలకు సరైన మద్దతు ధర కల్పించాలని అన్నదాతలు కోరుతున్నారు.

**మార్కెట్లో వ్యాపారుల మాయాజాలం..:**
రాత్రింబవళ్లు కష్టపడి చెమటనే పెట్టుబడిగా పెట్టి మిర్చి పంట పండిస్తే కనీస మద్దతు ధర లేకపోవడం గమనార్హంగా మారింది. పండించిన పంటను అమ్మకానికి మార్కెట్కు తీసుకవస్తే మార్కెట్లోని వ్యాపారులు వారి మాయాజాలంతో అన్నదాతలను బురిడి కొడుతూ తరుగు అనే పేరుతో అన్నదాతలను మోసం చేస్తు వ్యాపారులు ఆ తరుగుతో లక్షల రూపాయలు సంపదిస్తున్నారు. ఒకపక్క మద్దతు ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నట్టే వచ్చిన పంటను అమ్మేందుకు మార్కెట్కు తీసుకవస్తే వ్యాపారులు అన్నదాతలను మోసం చేస్తున్నారు. ఇలా అన్నదాతల మోసం చేసే వ్యాపారుల లైసెన్స్ను మార్కెట్ కమిటీ రద్దుచేసి తగిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని మార్కెట్ కమిటీని రైతులు కోరుతున్నారు.

### ఎర్రబంగారం పండించిన రైతుకు మద్దత్ కరువు

### మార్కెట్లో వ్యాపారుల మాయాజాలం

### దిక్కుతోచని స్థితిలో అన్నదాత

**మార్కెట్లో మిర్చికి కేటాయించిన ధరల వివరాలు..:**
వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో సోమవారం మిర్చిరేట్లు క్వింటా ధర ఈవిధంగా నమోదు అయ్యాయి. తేజ మిర్చి కొత్తరకం రూ.21,100, 341రకం మిర్చి రూ.20,100, వండర్ హాట్ కొత్తమిర్చి రకం రూ.22వేలు, 334రకం మిర్చి రూ.18వేలు, దీపిక మిర్చి రూ.21వేలు, 5531రకంమిర్చి 14,800 పలికిందని మార్కెట్ కార్యదర్శి సంగయ్య తెలిపారు.

# అవాంతరాలు లేని విద్యుత్ సరఫరా కొనసాగించాలి

### ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షలపుడు అప్రమత్తంగా ఉండాలి

### విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ విజయ్



**గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**
విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరాను అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని ట్రాన్స్కో మానుకోట డివిజనల్ ఇంజనీర్ విజయ్ ఆదేశించారు. గూడూరులోని ఓ ఫంక్షన్హాల్లో సోమవారం విద్యుత్ సబ్డివిజన్ పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. లైన్ల మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు జరిపే ముందు ఆయా వినియోగదారులకు, పై అధికారులకు విధిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాతనే సదరు పనులు కొనసాగించాలని సూచించారు. త్వరలో జరగనున్న ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయంలో సిబ్బంది అందు బాటులో ఉండాలని, సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన వినియోగదారులందరికీ లబ్ది చేకూరేలా చూడాలన్నారు. వినియోగదారులు కూడా విద్యుత్ సంస్థకు సహకరించాలని, ప్రతి వినియోగదారుడు మీటర్ ద్వారానే విద్యుత్ను వినియోగించుకోవాలని కోరారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దన్నారు. సిబ్బంది కూడా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా సహించేది లేదన్నారు. వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరించవద్దని, సౌమ్యంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎడిఇ కవిత, స్థానిక ఎఇ ప్రణీత్తో పాటు మూడు మండలాల పరిధిలోని ఎఇలు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**గార్ల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:**
పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు భాగస్వాములై కృషి చేయాలని ప్రభుత్వ నోడల్ వైద్యాధికారి డాక్టర్ రాజ్కుమార్ జాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధి పెద్దకిష్టాపురం, మర్రిగూడెం, గార్ల పల్లెదవఖానాలను సందర్శించి ఆయా దవాఖానాలలో ఓపిరిజిష్టర్లను, అటెండెన్స్, సిబ్బంది పనితీరును పరిశీలించి విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తు మెరుగైన వైద్యం అందించాలని తగు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో 5యేండ్లలోపు పిల్లలు 62వేలకు పైగా ఉండగా, గార్లమండలంలో 2వేలకుపైగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మార్చి3 ఆదివారం నిర్వహించే జాతీయ పల్స్పోలియో కార్యక్రమంలో అధికారులు, వైద్యఆరోగ్యశ్శాఖ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడిలు, ఆయా సెంటర్లలోసమన్వయంతో వ్యవహరించి పోలీయోచుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అందుకు ప్రధానంగా మురికివాడలు, గిరిజన ఏజన్సి ప్రాంతాలను లక్ష్యంగా పెట్టుకోవాలని, పోలియో చుక్కల విశిష్టత, తీసుకోనియెడలా కలిగే నష్టాలను వివరిస్తు గ్రామాలలో ర్యాలీలు, విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన



కల్పించాలని కోరారు. చిన్నారులకు పోలీయోచుక్కలు వేయించి కార్యక్రమాన్ని సద్వియోగం చేసుకోవాలని, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వాములై విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నవీన్కుమార్, డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ రజిత, డాక్టర్ అనిత, సబ్సెంటర్ ఇన్చార్జి సూపరిండెంట్ బెజ్జి, నర్సులు సీత, సునిత, రజిత, ఏఎన్ఎంలు, ఆశాలు పార్వతి, జ్యోతి, యూత్ నాయకులు మాళోత్ శాంతికుమార్, భూక్య రాంసింగ్, బాణోత్ మల్లిబాబు, మధు, పాషా, బాబులాల్, కిషోర్, శ్రీకాంత్, భావ్సింగ్, తదితరులున్నారు.

# వరంగల్ కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

**కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికలలో గద్దె దించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏకశిల పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు సీపీఐ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలపై పెనుభారం మోపే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను భారీగా పెంచి కార్పోరేట్లకు, పెట్టుబడిదారులకు లక్షలకోట్ల రాయితీలు కల్పించారని, ఇలాంటి ప్రజా రైతుల, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడిన మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్భాష్మియా, పనాసప్రసాద్, జిల్లానాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, గుండె బద్రి, జన్నురవి, ల్యాదెళ్ల శరత్, కండెనర్సయ్య, యాకూబ్, సుధీర్, రాజు, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్హెచ్ఆర్ఓ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్కు జాతీయ పురస్కారం

**మర్రిగూడ,26ఫిబ్రవరి,ప్రభాతవార్త :**
మండల కేంద్రానికి చెందిన శిలువేరు రాజశేఖర్ ప్రపంచ మాతృదినోత్సవం సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్లోని ఒంగోలులో జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. లిటిల్ ఛాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా ,వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను అందజేశారు.జాతీయ మానవ హక్కుల పరిరక్షణ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజశేఖర్ సామాజిక ఆధ్యాత్మిక రంగాలలో చేస్తున్న కృషికిగాను ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ లిటిల్ చాంప్స్ అకాడమీ సెక్రటరీ బుచేశ్వరరావు ,నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డా,బి,నాగరాజు, వివేకానంద సంస్థల విద్యావేత్త కొలుకలూరి రవి బాబు చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని ,తన సేవలను గుర్తించి జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద విద్యావిహార్ కరస్పాండెంట్ రఘు,ప్రదీప్,శివ,సాయి, నాట్యగురువు డాక్టర్ పావని చైతన్య,తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం అలవాటుచేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**
ప్రతీ ఒక్కరూ తమ ఆదాయంలో కొంతభాగం పొదుపుచేయడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు. ఆర్థిక వారోత్సవాలలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లీడ్బ్యాంక్ మేనేజర్ రాజ్ , డీఆర్డీవో పీడీ కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రామ్రెడ్డి, సంబంధిత బ్యాంకు అధికారుల సమక్షంలో ఈనెల 26నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే ఆర్బీఐ అక్షరాస్యత వారోత్సవాలు-2024 గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగించుటకు భారతీయ రిజర్వు బ్యాంక్ ప్రతీ సంవత్సరం ఫిబ్రవరిలో అక్షరాస్యత నిర్వహిస్తుందన్నారు. ప్రతీ మనిషీ తమ ఆర్థిక స్వీయ నియంత్రణకు బడ్జెట్ వేసుకొని తమ సంపాదనలో కొంతభాగం సాధారణ ఖర్చుల కోసం, మరికొంత భవిష్యత్ అవసరాల కోసం పొదుపు అలవాటు చేసుకోవాలని తద్వారా ఆర్థిక ఇబ్బందుల బారిన పడకుండా ఉంటారన్నారు. మనిషికి భవిష్యత్ ప్రణాళికలో ఆర్తిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం విద్యార్థులకు చేరాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సురక్షితమైన బ్యాంకింగ్ విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. డిజిటల్ చెల్లింపులతోపాటు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, అదేవిధంగా ఇతరులకు ఏటీఎం పిన్ నంబర్, బ్యాంక్ వివరాలు చెప్పకూడదన్నారు. ప్రతీ ఒక్కరు డిజిటల్ లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు విద్యాలక్ష్మిపోర్టల్ ద్వారా తక్షణమే రుణాలు మంజూరు చేసేలా బ్యాంక్ అధకారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# ప్రమాదకరంగా మరిన ఆత్మకూరు పెద్ద చెరువు కట్ట

## గత వానకాలం భారీ వర్షలకు కోతకు గురైన కట్ట పట్టించుకోని అధికారులు మరమ్మతులకు చర్యలు శూన్యం



**ఆత్మకూరు ఫిబ్రవరి26 ప్రభత వార్త**

ఆత్మకూరు పెద్ద చెరువు గత ఎడాది కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు కట్ట భారీ కోతకు గురికావడంతో స్థానిక ప్రజలు ఆందోలణకు గురవుతున్నారు.కట్టకు మరమ్మతులు చేయకుంటే రాన్ను వానకాలం కట్ట నిల్వం ప్రశ్నార్థకమే అంటు స్థానికులో చర్చ సాగుతోంది.కట్ట రోడ్డు పలు చోట్ల సగం పై కోతకు గురైందని.కట్ట పై నుండి వెళ్లన్న కష్టంగా మారిందని కట్టకు ఇరువైపుల ముళ్ల చెట్టు కమ్ముకోని వున్నాయని దినికి తో కట్ట కొన్ని చోట్ల నేరలుబారి ఇబ్బందికరకంగా మారిందని అటు వైపు వెళ్లే రైతులు అవేదన చెందుతున్నరు.అంలే కాకుండా చెరువులో సుభిక్షింగా వుంటే భూగర్భజలు పుష్కలంగా వుండి బావుల్లో సాగు.తాగు నీరు కోదవ వుండదని. భవిష్యత్‌లో కుడా చెరువులో ఎక్కవ నీరు నిల్వవుండేవిధంగా కట్టకు మరమ్మతుకు చర్య చెపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ,శిధిలావస్థకు చెరిన మత్తడి,, పంట పోలలకు ప్రధాన పాత్ర పోశించే మత్తడి పూర్తిగా శిధిలావస్థకు చెరుకుంది.పెద్ద చెరువు మత్తడి కుంగిపోయి ధ్వంసతమైంది మత్తడి మరమ్మతు చేయకంపోడంతో అటు వైపును రాకపోకలకు రైతులు ఇబ్బందులు పడుతున్నరు. ఎప్పటికైనా కట్టను మత్తడిని బాగుచేయాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాం .వేణుగోపాల్ డీఈ**

ఆత్మకూరు పెద్ద చెరువు మరమ్మతులకు కోసం డెబై ఆరు లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని నీధులు మంజురైతే పనులు మరమ్మత్తు చేపటేందుకు చర్యలు తీసుకుంటామని డీఈ తెలిపారు.

# ప్రజాసమస్యలు సత్వరమే పరష్కరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషిచేయాలని అన్నారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యలకోసం వారికి అర్థమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదుదారుల నుంచి 60విజ్ఞప్తులను అదనపు కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీ కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఆర్డీవో కృష్ణవేణిలతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా సమస్యలు రెవెన్యూశాఖపై దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ప్రజావాణిలో జిల్లాపంచాయీ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# కొలువైన ఏసీపీఎస్ నూతన కార్యవర్గం



**కలెక్టరేట్(మట్టెవాడ),ప్రభాతవార్త :**

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య చైతన్యపోరాట సమితి నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికైంది. ఏసీపీఎస్ కన్వీనర్ దేవ అరవింద్‌బాబు అధ్యక్షతన స్థానిక ఏవివి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎసీపీఎస్ జాతీయ అధ్యక్షులు ఫౌండర్ గందె ప్రేమ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు బొద్దుకూరి కిరణ్‌కుమార్ హాజరై ఎన్నికైన నూతన కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా చందా జగదీశ్వర్, కార్యదర్శిగా గదే వాసుదేవ్, కోశాధికారిగా సిహెచ్.నాగరాజు లతోపాటు మిగతా కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ఆర్యవైశ్యుల అభ్యున్నతికోసం ఏసీపీఎస్ తరుపున అలుపెరుగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏసీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు భువనగిరి రాజన్న, సంయుక్త కార్యదర్శి వి.నూతన కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డరమేష్, గుండా రాము, దారపూర్ణ, కార్యదర్శిలు వాసుదేవ్, వెంకటేశ్వర్లు, రమేష్, ముఖ్య సలహాదారులు, గుండ సంతోష్‌కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు యెలగందుల రాజు సభ్యులు పాల్గొన్నారు.

### జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి కుంభాభిషేకానికి మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

మార్చి 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 12 ఏండ్లకు ఒకసారి జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వర స్వామివారికి నిర్వహించే కుంభాషేకంలో పాల్గొనాల్సిందిగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. సోమవారం సచివాలయంలో జోగులాంబ ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధాన అర్చకులు ఆనంద శర్మ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు. అనంతరం కర్నూలు జిల్లా అహోబిలం రుద్రారం గ్రామంలోని నరసింహ స్వామి వారికి పారువేట ఉత్సవంలో భాగంగా పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరుతూ మంత్రి సురేఖకు ఆహ్వానం అందించారు. కర్నూలు జిల్లా అహోబిలం రుద్రారం గ్రామంలో కాకతీయ ప్రతాపరుద్రుని కాలంలో నిర్మించిన దేవాలయంలో కొలువై ఉన్న నరసింహ స్వామి వారికి ఇకనుంచి ప్రతిఏటా పారువేట ఉత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించాల్సిందిగా అహోబిలం పీఠాధిపతి నుంచి ఆహ్వానం అందింది. ఈ ఉత్సవంలో భాగంగా ఈనెల 28న ప్రభుత్వం తరుపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించాల్సిందిగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి జోగులాంబ ఆలయ ఈఓ, ఇతర అధికారులు, అర్చకులు ఆహ్వానించారు.

వరంగల్ వార్త

# సంరక్ష హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు

## చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్ కుమార్



**పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని వెంకట్రామ థియేటర్ జంక్షన్ వద్ద గల సంరక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని 21 చోట్ల ఉచిత డయాబెటిక్ (మధుమేహ) స్క్రీనింగ్ క్యాంపులు ఈనెల 27 ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఉచిత డయాగ్నస్టిక్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించబడతాయని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంరక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్ కుమార్, వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు డాక్టర్ అజిత్ మహమ్మద్, డాక్టర్లు లక్ష్మి దీపక్, శ్రీనివాస్, మేఘన, శ్రావ్యరెడ్డి, హరీష్, పోలా నటరాజ్, గుత్తికొండ నవీన్ తదితరులు కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంరక్ష మల్టీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో బ్లడ్ షుగర్, బిపి, పలు రకాల వైద్య పరీక్షలతో పాటు ముఖ్యంగా ఫిజిషియన్, డయాగ్నస్టిలతో ఉచిత కన్సల్టేషన్ అవసరమైతే ఉచితంగా ఈసీజీ కూడా తీసి డైటీషియన్ వైద్య నిపుణులచే రోగులకు సలహాలు, సూచనలతో పాటు ఉచిత వైద్య సేవలు కూడా అందించబడతాయని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రేటర్‌లో గ్రీవెన్స్ కార్యక్రమం

**వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు వాటిని అందచేశారు. ఈసందర్భంగా ప్రజావాణిలో ఫిర్యాదుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో 12, హెల్త్ అండ్ సానిటేషన్‌కు నాలుగు, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 15, టౌన్‌ప్లానింగ్‌కు 32ఫిర్యాదులతో మొత్తం 63 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటి ప్లానర్ వెంకన్న, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సెక్రటరీ విజయలక్ష్మీ హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీసీపీ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# సీపీఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*

ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వ ధమనకాండకు నిరసనగా జనగామలో మోడీ దిష్టిబొమ్మను సీపీఐ ఆధ్వర్యంలో దగ్ధం చేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి తెలిపారు. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ కార్యకర్తలతో కలిసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని రైతులు చేస్తున్న ఆందోళనకారులపై బీజేపీ ప్రభుత్వం లాఠీచార్జి చేయడమే కాకుండా కాల్పులు జరపడంతో ఒకరైతు మరణించాడని, దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మోడి విధానాలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న వారు కోరిన న్యాయమైన గిట్టుబాటు ధరను ప్రభుత్వం చట్టబద్ధంగా నిర్ణయించి వారి



ఉద్యమాన్ని ఆపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతు ఉద్యమాన్ని పరిష్కరించలేని పక్షంలో దేశంలోని రైతులందరు సంఘటితమై రైతు కార్మిక వర్గం సమైక్యంగా రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీని చిత్తుగా ఓడించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్దన్, చొప్పరి సోమయ్య, జువారి రమేష్, కావట్ యాదగిరి, రావుల సదానందం, పాతూరు ప్రశాంత్, మల్లేశం, కుమారస్వామి, తోటరమేష్, గూడెల్లి రాజు, చామకూర యాకూబ్, శ్రీశైలం, నగేష్, సఖి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేగేట్ అండర్‌పాస్ నిర్మాణానికి శంకుస్థాపన

*రఘునాథపల్లి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామం వెళ్లే దారిలో 471 నంబర్‌గల రైల్వే గేట్ వద్ద ప్రయాణీకుల ప్రజల సౌకర్యార్థం అండర్‌పాస్ నిర్మాణానికి దేశ ప్రధాని మోడీ సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈసందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ రైల్వే దేశం మొత్తంలో అతిపెద్ద ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ అన్నారు. తక్కువ ధరతో ఎక్కువదూరం ప్రయాణం చేయవచ్చని, అలాగే సరుకు రవాణాకు అనువైన వ్యవస్థ అని వివరించారు. ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీనుంచి దేశ వ్యాప్తంగా 554 రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన, 1500అండర్‌పాస్‌లను వర్చువల్ ప్రారంభించడం చాలా సంతోషం అన్నారు. ఈకార్యక్రమంలో ఎం.రామకృష్ణరాజు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ నార్త్ వెన్ యు కోఆర్డినేటర్ గట్టు కుమారస్వామి, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సత్యారావు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ గణేష్‌కుమార్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు భూక్య తిరుపతిరావు, బొల్లపల్లి శ్రీనివాస్, బత్తుల కిరణ్‌కుమార్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణా పట్టివేత

*తరిగొప్పుల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని ఎన్యనాయక్ తండా చౌరస్తా వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ట్రాక్టర్ నర్మెట నుంచి బొత్తలపర్రెకు ఆదివారం అక్రమ కలప రవాణా చేస్తుండగా పట్టుబడినట్లు ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపారు. అనుమానాస్పదంగా ఉన్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా అందులో వేప కలప పట్టుబడిందని, ఆగపేట గ్రామానికి చెందిన డ్రైవర్ నక్క శ్రీకాంత్‌ను విచారించగా అతని వద్ద ఎలంటి కలప రవాణా అనుమతి పత్రాలు లేనందున ట్రాక్టర్‌ను దాదాపు నాలుగు టన్నుల వేప కర్రను సోమవారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## కవి, కళాకారుడు మాన్యపు భుజేందర్‌కు సన్మానం

*జనగామ టౌన్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన మాన్యపు భుజేందర్‌ను ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం యువ కవి చిలుమోజు సాయికిరణ్ రచించిన కవన తీగ పుస్తకావిష్కరణ జనగామలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సభలో శ్రీపోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యపు భుజేందర్‌కు ఐక్యవేదిక నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయసంకల్పయాత్రను జయప్రదం చేయండి

*పాలకుర్తి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*



బీజేపీ విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలని బీజేపీ వరంగల్ పార్లమెంట్ ప్రభారి వి.మురళీధర్‌గౌడ్ తెలిపారు. పాలకుర్తి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ సభాధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ ప్రభారి వి.మురళీధర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన విజయసంకల్ప యాత్ర మార్చి 1న నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో నరేంద్రమోడీ మూడవసారి ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. ప్రపంచం నలుమూలల భరత్ గొప్ప తనాన్ని, కీర్తిప్రతిష్ఠలు ఎలుగెత్తిచాటిన మహోన్నత వ్యక్తి నరేంద్రమోడీ నాయకత్వంపట్ల ప్రజలంతా నమ్మకంతో ఉన్నారని అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయరామా రావు, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి, రిటైర్డ్ డీజీపీ క్రిష్ణప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా నాయకులు శంకర్, రంగు రాములు, ఝాన్సీ, సోమన్న, వివిధ మండలాల అధ్యక్షులు, పల్లెకుమార్, దుంపలసంపత్, సురేష్, రవి, ఉపేందర్, సుధాకర్, సత్తన్న, సృజన్, నవీన్‌రెడ్డి, నరేంద్ర, కనకయ్య, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం కృష్ణాజిగూడెంలో బుస్స వెంకటయ్య, పల్లగుట్టలో గుండెల్లి వెంకటయ్య మృతిచెందగా ఇరువురి భౌతికకాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పొట్లపల్లి శ్రీధర్‌రావు, మామిడాల లింగారెడ్డి, జంగం యాదగిరి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందచేత

*పాలకుర్తి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సేవాలాల్ విద్యార్థిసేన తరుపున పరీక్షా సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శోభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్‌చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతోత్సవాల సందర్భంగా సోమవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందచేసినట్లు తెలిపారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ గురించి వివరించారు. సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా ఇన్‌చార్జి ధరావత్ ప్రకాష్‌నాయక్, సహాయ కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్జెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ

*తరిగొప్పుల, ఫిబ్రవరి26 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక అనాథ వృద్ధాశ్రమంలో ఆర్‌జెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎం.జాన్ జయమణి హాజరయ్యారు. ఈసందర్భంగా కెఎం.జాన్ మాట్లాడుతూ తరిగొప్పుల వెల్ఫేర్ సొసైటీ ద్వారా గ్రామాలలోని పేద మహిళలకు మూడునెలల పాటు కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చిన తరువాత ఆర్జెఎస్ ఫౌండేషన్ ద్వారా ఎలాన్ మేరీ ముద్దమల్లె సహకారంతో ఆర్జెఎస్ ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఒక్కో గ్రూపులో 22మంది సభ్యులుగా జమచేసి వీరందరికి కూడా మిషన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చ్ ఫాస్టర్ ఎ.పీటర్, చర్చి అధ్యక్షుడు ఖాతా దేవదానం, దామెర జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.



# పాత పద్ధతిలోనే హెల్పర్స్‌కి ప్రమోషన్ ఇవ్వాలి

**-సిఐటియు నాయకుల డిమాండ్**




*మహబూబాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త*

అంగన్వాడి హెల్పర్స్‌కి పాత పద్ధతిలోనే ప్రమోషన్‌లు కల్పించాలని సిఐటియు సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందులు డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో సీఈవో రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు ప్రమోషన్‌తో సౌకర్యం, విద్యార్హత పదోవతరగతి ఉన్న దానిని ఇంటర్‌కు మార్చారని దీని ద్వారా ఎక్కువమంది హెల్పర్స్ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రమోషన్ వయస్సు 50సంవత్సరాలకు పెంచాలన్నారు. రాష్ట్రంలో 70వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారని ఇందులో సగం మంది హెల్పర్లు 45సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్నారని వీరికి గతంలో పదోవ తరగతి ప్రకారం టీచర్‌గా ప్రమోషన్ ఉండేదని గత ప్రభుత్వం విద్యార్హత ఇంటర్‌గా మార్చిందన్నారు. ఇప్పటి వరకు పదోవ తరగతి పెట్టి ఉన్నపలంగా రెగ్యులర్ ఇంటర్ ఉండాలంటే ఎలా సాధ్యమవుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు సేవలందించే హెల్పర్స్ రెగ్యులర్ ఇంటర్ ఎలా చేస్తారన్నారు. రాష్ట్రంలో 40వేల మినీ అంగన్వాడి టీచర్స్ ఎలాంటి విద్యార్హత కండిషన్ లేకుండా మెయిన్ అంగన్వాడి టీచర్‌గా గుర్తించి వారికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు. అదేవిధంగా అంగన్వాడి హెల్పర్లకు కూడా న్యాయం చేయాలని పాత పద్ధతి ప్రకారమే ప్రమోషన్స్ కల్పించాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. నాయకులు మంగమ్మ, మౌనిక, యమునా, సరోజ, సుజాత, జ్యోతి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారిగా అభిమన్యూ

*మహబూబాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా అభిమన్యూ ఇటీవల బాధ్యతలు తీసుకోగా సోమవారం ఫర్టిలైజర్ ఫస్టిసైడ్స్ సంఘం ఉపాధ్యక్షుడు చిందిరాల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి చాంబర్‌లో కలసి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో శ్రీనివాస్, రఘు, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త*



ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తున్న వెంటనే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అధికారులకు తెలిపారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మరిపెడ మండలం చిల్లంచెర్ల గ్రామానికి చెందిన తాళ్ల సోమలక్ష్మి తనకు చెందిన భూమి సర్వే నెంబర్ 110, 111, 112 లో మిగులు భూమిలో ఇతర వ్యక్తులు తమ పేర్ల మీద నమోదు చేసుకున్నారని రీ సర్వే చేయించి తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. మొత్తం 76ధరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి ఆయా శాఖలకు అందజేసినట్లు తెలిపారు. జెడ్పిసీఈవో రామాదేవి, సిపిఓ సుబ్బారావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరకగూడెం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పి

*కరకగూడెం,ప్రభాతవార్త:*




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిఎస్పి రవీందర్‌రెడ్డి కరకగూడెం పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు దస్త్రాలను పరిశీలించారు. దస్త్రాలలో సమాచారం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్థానిక ఎస్సై ఏ రాజేందర్‌కు సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిఘా కెమేరాల నిర్వహణ పనితీరును పరిశీలించారు. మారుమూల మండలం కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు జామెట్రీ బాక్సులు వితరణ

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*

మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు మరియు ఇంగ్లీషు మాధ్యమాలలో పదవతరగతి చదువుతున్న 46మంది విద్యార్థులకు సోమవారం మల్లెలమడుగుకు చెందిన అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీవారి చేత గౌరవ డాక్టరేట్ పొందిన తాళ్ళూరి దేవమణి ప్యాడ్లు పెన్నులు జామెట్రీ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను చదువుకోలేక పోయినా తనకున్న పాటలు పాడే నైపుణ్యంతో అంబేద్కర్ భావజాలన్ని అందిపుచ్చుకొని కళామతల్లి ఫౌండేషన్ ఏర్పాటుచేసి సమాజానిక పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నాని అందులో భాగంగానే స్వంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకునే విద్యార్థులకు తనకు చేతనైన సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవమణిని ఎస్ఎంసి కో ఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న ప్రధానోపాధ్యాయులు కొండవీటి గోపీవరప్రసాద్ సిబ్బంది ప్రేమసాగర్ ఆవుల విజయభాస్కర్ వీరయ్య శ్రీనివాసరావు మురళి శ్రీనివాసరెడ్డి వెంకటరెడ్డి ప్రేమకుమారి వేదకుమారి మంజులదేవి జయప్రద విజయలక్ష్మి అనురాధ చిటిట్టబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు దేవమణికి కృతజ్ఞతలు తెలిపారు.



## వైస్ ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*



అశ్వాపురం వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రంపై సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో భద్రాచలం ఇంచార్జ్ ఆర్‌డీఓ సుమ సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మండలంలో మొత్తం 12మంది ఎంపీటీసీలు వుండగా ప్రత్యేక సమావేశానికి 8మంది హాజరై వైస్ ఎంపీపీకి వ్యతిరేకంగా చేతులెత్తారు. తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత అవిశ్వాస తీర్మానం అనంతరం ప్రత్యేక సమావేశానికి హాజరైంది. ఈ సమావేశంలో తహశీల్దార్ బి స్వర్ణ ఎంపీడీఓ వరప్రసాద్ పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి రూ1,01,116అందజేసిన కళ్ళెం

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం మొండికుంటలోని కెవిఆర్ ఫంక్షన్‌హాల్ యజమాని కళ్ళెం వీరారెడ్డి తనయుడు 1,01,116రూపాయల చెక్కును ఆలయ నిర్మాణకమిటి సభ్యులకు తన తండ్రి చేతులమీదుగా అందజేశాడు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ నిర్మాణకమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకమిటి సభ్యులు మాజీ తాజా సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఎడ్ల ప్రతాపరెడ్డి కాసరబాద శ్రీను తోట రాములు పాటి మన్మథరెడ్డి రామగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగు జెడ్‌పీహెచ్‌ఎస్‌లో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురైనారు. ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ పదవతరగతి విద్యార్థులకు పరీక్షలలో అనుసరించాల్సిన మెళకువలను వివరించారు. ఎస్ఎంసి కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పేమసాగర్ ఆవుల విజయభాస్కర్ వీరయ్య శ్రీనివాసరావు మురళి శ్రీనివాసరెడ్డి వెంకటరెడ్డి ప్రేమకుమారి జయప్రద విజయలక్ష్మి మంజులదేవి వేదకుమారి అనురాధ చిట్టిబాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

రానున్న వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య తెలిపారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు ప్రత్యేక చొర చూపి నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామాల్లోని బోర్లు, చేతి పంపులు ఇతర్తరా సామాగ్రి విషయంలో ఏమైనా మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపించుకోని సమస్యలు లేకుండా చూసుకోవాలని అన్నారు. సమావేశంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, ప్రత్యేకాధికారి డి.సంజీవరావు, ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ ఏఈలు రాజశేఖర్, నాయబ్ తాసీల్దార్ రామ్మోహన్, ఎంపిటీసీలు జాడీ మహేశ్వరి-రమేష్, బోడ మమత, బాసాని రవి, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, ఆయా శాఖ అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

**- సీపీఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్‌కుమార్**

**- మోదీ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నిరసన కార్యక్రమం**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26:*

రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కొమురయ్య భవన్ నుంచి ర్యాలీగా అంబేద్కర్ కూడలీలో వరకు వెళ్లారు. అనంతరం నిరసన చేపట్టి మాట్లాడారు. ఈ నెల 13న 200 మంది రైతు సంఘాలు చలో డిల్లీకి పిలుపునివ్వడం




జరిగిందన్నారు. రైతులను ఢిల్లీకి రాకుండా హర్యానా రాష్ట్రంలో ఢిల్లీ సరిహద్దులో పోలీస్ బలగాలను ఉపయోగించి లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే రైతులకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్యాతరాజు సతీష్, నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్, పీక రవి, అరబోయిన వెంకటేష్, పొనగంటి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ బిఆర్ఎస్ ఖాళీ..!

**-కాంగ్రెస్‌లో చేరేందుకు ముఖ్య నేతలు రెడీ**

**-నేడో, రేపో కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం**

*రేగొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

ఎప్పుడైతే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అప్పటి నుండి బిఆర్ఎస్‌లో ఉన్న కీలక నేతలతో పాటు బిజేపిలో ఉన్న వాళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లో ఉన్న కీలక నాయకులు చాలామంది కాంగ్రెస్ బాటపట్టారు. తాజాగా మండలకేంద్రానికి చెందిన సీనీయర్ బిఆర్ఎస్ నాయకులు, మండల స్థాయి ప్రజాప్రతినిధితో పాటు ఇద్దరు ఎంపిటీసీలు, ముగ్గురు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణా రెడ్డి అనుచరుడు యువసేన నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. మండలానికి చెందిన సుమారు 15మంది బిఆర్ఎస్‌కు చెందిన ముఖ్యనేతలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ఆదివారం సాయంత్రం కలిసినట్లు తెలిసింది. బుధవారం లేదా గురువారం మండలంలో ఒక కార్యక్రమం నిర్వహించి వీరందరికీ కాంగ్రెస్ కండువా కపేందుకు సిద్ధమైనట్లు సమాచారం, కాంగ్రెస్ పార్టీకి సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ రావాలని పార్టీలో కొత్తపాత లేకుండా అందరికీ సమన్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల ముందు రేగొండ బిఆర్ఎస్ పార్టీ నుండి ముఖ్య నేతలంతా కాంగ్రెస్‌లో చేరుతుండడంతో ఆపార్టీకి పెద్ద షాక్ తగలనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఓడిపోయిన సంగతి తెలసిందే. ఎన్నికల అనంతరం ఇప్పటి వరకు ఒక్కరిద్దరి నాయకులతో మాత్రమే మాట్లాడారని, ఇప్పటి వరకు కూడా కలవలేదని తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల ముందు కార్యకర్తలు అంతా సమావేశపరిచేందుకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే ఇప్పటికే టేకుమట్ల మండలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించింది తెలిసిందే. అయినప్పటికీ మండలంలో నుండి కాకుండా నియోజకవర్గంలో బిఆర్ఎస్ నేతలంతా కాంగ్రెస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ రేగొండ బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ కావడం ఖాయమని తెలిసింది.

## 28న చలో ఆత్మకూరు

*ఆత్మకూరు,ఫీబ్రవరి26 ప్రభతవార్త*



బీఆర్ఎస్ కార్యకర్తపై అక్రమ కేసులు పెట్టారని అరోపింస్తు ఫిబ్రవరి28న చలో ఆత్మకూరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాజి ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి తెలిపారు. సోమవారం చల్లా ధర్మారెడ్డి హన్మకోండలోని తన నివాసంలో మాట్లాడుతూ అగ్రంపహడ్ జాతరలో బీఆర్ఎస్ నాయకులు పార్టీ నినాదాలు చేసినందుకు పోలీసులు తమ పార్టీ నాయకులను అరెస్టు చేసి కోట్టారని అరోపించారు. పోలీసుల పై చర్యలు తీసుకోవాలని 28న ఆత్మకూరులో ధర్నా చెపట్టానున్నట్లు ధర్మారెడ్డి చెప్పారు.

## మార్చి 3న ఆంధ్రలోని శ్రీరామగిరిలో రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మార్చి 03వ తేదీన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లాలోని వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరి నందు గల శ్రీసుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు శ్రీస్వామి వారి కళ్యాణం జరగనుంది. ఈ నేపథ్యంలో శ్రీస్వామి ప్రచార రథంలో ఉత్సవమూర్తులు పయనమవ్వనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సోమవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.

# విద్యార్థినీలు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి

**-చిట్యాల సిఐ దాసరపు వేణు చందర్**

*చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

విద్యార్థినీలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి, ఉత్తమ ఫలితాలతో పాటు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని చిట్యాల సిఐ దాసరపు వేణుచందర్ పిలుపునిచ్చారు.. మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికలల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ గోల్కోండ భిక్షపతి అధ్యక్షతన పదవ తరగతి, ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ముఖ్యఅతిధిగా సీఐ వేణుచందర్ హాజరై మాట్లాడారు. విద్యా విధానంలో నేడు సమూలమైన మార్పులు ఏర్పడ్డాయని, వాటికి



అనుగుణంగా విద్యార్థులు పోటీతత్వాన్ని ఏర్పరచుకొని ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలని కోరారు. ప్రధానంగా మహిళలకు ప్రభుత్వం రిజర్వేషన్ స్థాయిలను పెంచిందని, విద్యార్థినీలు రిజర్వేషన్‌లను సద్వినియోగం చేసుకోవడానికి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలని అన్నారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెబర్లను గుర్తుంచుకోవాలని హితవు పలికారు. విద్యార్థినీల ఆశయాలతో పాటు తల్లిదండ్రుల కలలను. పాఠశాల ప్రతిష్టలను కాపాడాలని తెలిపారు. అనంతరం సీఐ వేణుచందర్‌ను ప్రిన్సిపాల్ భిక్షపతి, ఎస్సై రమేష్‌లు శాలువాలతో సన్మానించారు. సమావేశంలో ఎస్సై రమేష్, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అకాడమి చైర్మన్ నియామకం హర్షణీయం

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26:*

నూతన మీడియా అకాడమీ చైర్మన్‌గా కె. శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల టీయూడబ్ల్యుజే ఐజేయూ జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్‌లు హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా జర్నలిస్టుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**-చిట్యాల ఎంపిడిఓ రామయ్య**

*చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ రామయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత : ఇద్దరిపై కేసు నమోదు

*చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని వెంచరామి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. రేగొండ మండలం మడతపల్లి గ్రామానికి చెందిన జలుగూరి చిరంజీవి అనే ట్రాక్టర్ డ్రైవర్ ఎలాంటి అనుమతలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా జడల్‌పేట మూలమలుపు వద్ద పట్టుకున్నట్లు చెప్పారు. డ్రైవర్‌తో పాటు ట్రాక్టర్ ఓనర్ ఆరదండి కుమారస్వామిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుళ్లు సిద్ధార్థ, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారుల నిర్లక్ష్యం

**-నామమాత్రంగా సాగిన సమావేశం**

*చిట్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, ఇందుకోసం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి అధికారులు మండలస్థాయి అధికారులకు అవగాహన కల్పించాల్సి ఉందని ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఇందుకు భిన్నంగా సోమవారం చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, అధికారులు చేతలు దులుపుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మండల స్పెషల్ ఆపీసర్‌గా ఉన్న సీఈఓ విజయలక్ష్మీ సమావేశానికి గైర్హాజరు కాగా, ఎంపిపి దావు వినోద సైతం గైర్హాజరు కావడం విమర్శలకు తావిస్తోంది. గ్రామాల స్పెషల్ ఆఫీసర్‌ల వ్యవహారం పూర్తిస్థాయిలో లేదని విమర్శలు ఉన్నాయి. అయితే పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో హాజరైనప్పటికీ తాగునీటి ఎద్దడి నివారణ కోసం చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల వివరాలను తెలియజేసేందుకు జిల్లాస్థాయి అధికారులు లేకపోవడం వలన అవగాహన సదస్సు తూతూమంత్రంగా సాగిందని తెలుస్తోంది. ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ ప్రహ్లాద్‌లు హాజరైనట్లు అధికారులు చెప్పారు. ఈవిషయమై ఎంపిడిఓ రామయ్యను వివరణ కోరగా బిజీ షెడ్యూలఖ కారణంగా మండల ప్రత్యేకాధికారి, ఎంపిపి హాజరు కాలేకపోయారని తెలిపారు.

# బాలాజీ అగ్రిమాల్‌పై చర్యలు తీసుకోవాలి

**-రైతుల రాస్తారోకో, ధర్నా**



మహబూబాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించిన బాలాజీ అగ్రిమాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు రాందాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తోటి రైతులతో కలిసి బాలాజీ అగ్రిమాల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బాబునాయక్‌తండాకు చెందిన కొంతమంది రైతులం కలసి గత డిసెంబర్-2023లో ఆర్ఎన్ఆర్ రకం వరి విత్తనాలను స్థానిక బాలాజీ అగ్రిమాల్ వద్ద కొనుగోలు చేశామన్నారు. కొనుగోలు సమయంలో కూడా బస్తాకు రూ.1150 తీసుకొని బిల్లు మాత్రం రూ.1100లకే ఇచ్చారని ఇదేంటని ప్రశ్నించగా ఇలాగే ఇస్తాం తీసుకుంటే తీసుకోండి లేకుంటే మీ ఇష్టం అన్నాడని వారు తెలిపారు. 120రోజుల పంటకు గాను రెండు నెలల్లోనే పంట ఏపుగా పెరిగి మొత్తం తుంగ రావడంతో తాము మోసపోయామని గ్రహించి విత్తనాలు విక్రయించిన బాలాజీ అగ్రిమాల్‌కు వచ్చి అడుగగా మేము విక్రయించిది ఒరిజనల్ విత్తనాలే అని మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండని సదరు యజమాని కులం పేరుతో దూషించి దుకాణం నుండి బయటకు వెళ్లాలని నిర్లక్ష్యంగా సమాధానం చేప్పాడని దాంతో ఎం చేయాలో తెలియక సదరు సాపులో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులందరం కలసి షాపు ఎదుట ధర్నా చేశామన్నారు. పోలీసుల జోక్యంతో ధర్నాను విరమింపజేశామన్నారు. ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టి మరోసారి రైతులు మోసపోకుండా సదరు బాలాజీ అగ్రిమాల్‌పై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ ధర్నాలో రైతులు కిషన్, రాము, సోమ్లు, హిరా, శ్రీను తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## పెన్షన్‌లు మంజూరు చేయాలి

కురవి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

మండలంలో ఉన్న వితంతు, వికలాంగ, వృద్ధులకు నూతన పెన్షన్‌లు మంజూరు చేయాలని గిరిజన సంఘం మండల నాయకులు కిషన్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రజావాణిలో సంబందిత బాధితుల నుండి ధరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పెన్షన్‌కు అర్హత ఉండి పెన్షన్ పొందలేని వారు అనేకమంది ఉన్నారని అన్నారు. వారికి కుటుంబ పోషణ కూడా కష్టమవుతుందని వారికి నూతన పెన్షన్ మంజూరు చేసి ఆసరాగా నిలవాలని కోరారు. ధరఖాస్తులు ఇచ్చిన వారిలో మాలోతు వీణ, బానోత్ బద్రి, సుగుణ, తారాచంద్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న టిసిసి పరీక్షలు

మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలో గత రెండు రోజుల క్రితం ప్రారంభమైన టిసిసి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. డ్రాయింగ్ లోయర్‌లో 195మందికి 104మంది హాజరు కాగా, హైయ్యర్‌లో 70మందికి గాను 53హాజరయ్యారన్నారు. టైలరింగ్ విభాగంలో 71మందికి గాను 41మంది హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ ఎసిజిఈ మందుల శ్రీరాములు చేస్తున్నారని, సిఎస్, డిఓఎస్‌లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సీసీరోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి

కురవి, ఫిబ్రవరి26,ప్రభాతవార్త



మండలంలోని చీమలతండా పరిధిలోని భంగ్యతండాలో సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత సహకారంతో ఎస్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపట్టినట్లు ఆమె తెలిపారు. గత ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో అనేక సీసీరోడ్లు, సైడ్ కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నామని అందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు రవినాయక్, మాజీ సర్పంచ్‌లు భూక్య మంగిలాల్, భూక్య హచ్యనాయక్, వెంకన్న, చింగ్యనాయక్, రాధాకృష్ణ, వాగ్యనాయక్, చంద్రునాయక్, సుందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మరిపెడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో కొమ్ముగూళ్ల వద్ద జరుగుతున్న ఉపాధిహామి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 80వేల కోట్లు కేటాయించగా ఈ యెడాది కేవలం 60వేల కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం అన్నారు. ఉపాధి కూలీలకు రావాల్సిన బిల్లులు సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని కేంద్రప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. 2005లో వాహపక్షాల సహకారంలో నాటి యూపిఏ ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని తీసుకరాగా ఆ చట్టానికి తూట్లుపొడిచి బిజెపి ప్రభుత్వం నిధులను ఇతర రంగాలకు దారి మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి గడ్డపార, పార, తట్టలు మంజూరు చేయాలన్నారు. బి.సంధ్య, ఆర్. శోభారాణి, కౌసల్య, వెంకన్న, సీతారాములు, కృష్ణ మూర్తి, సువార్త, మహేష్, ఎల్లమ్మ, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిదేవి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మహబూబాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని గాయత్రిదేవి కళ్యాణాన్ని వేదపండితులు, అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో దేవాలయ భూమిని కబ్జాపెట్టిన విషయాన్ని అనేకసార్లు అధికారులకు పిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోలేదని దేవాలయ అర్చకులు ఎమ్మెల్యేకు విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ భూములను కబ్జాచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకొని కబ్జాకు గురైన భూమిని తిరిగి దేవాలయానికి అప్పగిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల అజాగ్రత్తగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

విద్యార్థుల పట్ల అజాగ్రత్తగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ హెచ్చరించారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్లో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు కష్టపడి చదువి కళాశాలకు, జిల్లాకు, మీ తల్లిదండ్రులకు పేరు తీసుకరావాలన్నారు. కళాశాలల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## డిఈఈ కిషోర్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త



ముస్లిం మైనార్టీల పెళ్లిళ్లకై ఉచితంగా ఇవ్వదానికి నిర్మించబోయే షాధీఖానా ఎన్ఓసి కొరకు డిఈఈ కిషోర్‌కుమార్ రూ.5లక్షలు డిమాండ్ చేస్తున్నాడని ముస్లిం జెఎసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి అహ్మద్‌ఖాన్ ఆరోపించాడు. సోమవారం ముస్లింలతో కలిసి స్థానిక కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింల భూమి సర్వేనెంబర్ 669కి ఎఫ్‌టిఎల్ హద్దులు పెట్టడానికి డిఈఈ కిషోర్‌కుమార్ ముస్లింల నుండి 25లక్షలు డిమాండ్ చేసినట్లు వారు ఆరోపించారు. లేనియెడల సదరు భూమి చెరువులో మునిగిపోయేలా హద్దులు నిర్ణయిస్తామంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడన్నారు. గత నాలుగేళ్లుగా పట్టణంలోని అనేక చెరువులు, కుటంలపై జారీ అయిన ఎన్ఓసిలపై, అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించాలన్నారు. వెంటనే సదరు అధికారిపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జహిరుద్దీన్, ముస్లిం జెఎసి నాయకులు అలీం, జీయా, రవూఫ్, సలీం, అజీజ్, రావూఫ్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం

మరిపెడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త



గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించడంతో గడ్డివాము దగ్ధమైన ఘటన మండలంలోని బాబోజి గూడెం పంచాయతీ బోజ్యతండాలో తెల్లవా రుజా మున చోటుచేసుకుంది. బాధితుడు, తండావాసుల కథనం ప్రకారం బొజ్యతండాకు చెందిన గుగులోతు బోజ్యా వ్యవసాయం చేసుకునేవాడు. తన పశువుల నిమిత్తం కొట్టం వద్ద 500మోపుల గడ్డివాము చేసి పెట్టాడు. కాగా కొంతమంది గుర్తుతెలియని దుండగులు గడ్డివాముకు నిప్పు అంటించడంతో పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న వారు అగ్నిమాపకశాఖకు తెలుపడంతో వారు వచ్చి మంటలార్పారు. పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితుడు బోజ్యా తెలిపాడు.

# రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి : సిఐ సంజీవ

తొర్రూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని తొర్రూరు సిఐ టి.సంజీవ అన్నారు.సోమవారం చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ సంయుక్తగా డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి వెంకన్నతో కలిసి సిఐ సంజీవ మాట్లాడుతూ సంఘం రక్తదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినంద నీయమని అన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో సుమారు 140 మంది రక్తదానం చేయడం గర్వించదగినదని రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాపాయంలో ఉన్న వాళ్ళకు ప్రాణదాతలు అవుతారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్,తొర్రూరు ఎస్సై జగదీష్,ప్రముఖ వైద్యులు



డాక్టర్ రాజేందర్ రెడ్డి,యాదగిరి రెడ్డి,కిరణ్ కుమార్,ఉపేందర్,పాండు,8వ వార్డు కౌన్సిలర్ నర్కుటి గజానంద్,సంగం ఉపాధ్యక్షుడు పేర్ల సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి చిల్ల వెంకటేష్,కార్యదర్శి పేర్ల ముత్తయ్య,కోశాధికారి పత్తి పవన్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రతిభను వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్ట్: ఎస్ఎఫ్ఐ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం కోసమే టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర అనిల్, వనం రాజు అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ కూడా చైతన్యవంతంతో, విద్యార్థి జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం అనే ఆచరణాత్మక నినాదాలు ముందుకు తీసుకెళ్తూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను తీసి వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని వారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని లక్ష్యాల వైపు ప్రయాణించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, ఆత్మకూరు మండల నాయకులు వెంకటేష్, సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంటకుక్కర్ పేలి వర్కర్‌కు గాయాలు

చిన్నగూడూరు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో కుక్కర్ పేలి అందులో పనిచేస్తున్న వర్కర్ గాయాల పాలైంది. వివరాల్లోకి వెళితే కస్తూర్బాగాంధీ వసతి గృహంలో సోమవారం సాయంత్రం వంట చేస్తున్న క్రమంలో పప్పు కుక్కర్ పేలడంతో పక్కనే ఉన్న ఇద్దరు వర్కర్లపై పడగా వారికి గాయాలయ్యాయి. వెంటనే కళాశాల ఎస్ఓ వారికి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ ద్వారా మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## యాదాద్రి మేడారం చల్లూరు ప్రాంగణం నాడు జయసంద్రం, నేడు నిర్మానుష్యం

రాజాపేట ప్రభాతవార్త:



మేడారం జాతర తలపించేలా నిర్మానుష్య ప్రాంగణం ఎత్తైన కొండల మధ్య, ప్రకృతి రమణీయ కమనీయ అందాల వాతావరణంలో నెలకొన్న యాదాద్రి మేడారం చల్లూరు జాతర ప్రాంగణం సోమవారం వెలవెల పోయింది. ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గద్దెల ప్రాంగణం జనసంద్రంతో కనిపించగా జాతర ముగిసిన అనంతరం సోమవారం నిర్మానుష్యంగా మారింది. అమ్మవార్లు వనం నుంచి జనంలోకి వచ్చి భక్తులచే మొక్కులు పూజలు అందుకున్న అనంతరం తిరిగి వనప్రవేశం చేయగా చల్లూరు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ప్రాంతం అంతా ఆధ్యాత్మిక చింతన భక్తి పరవశంతో నిండిపోయింది. చివరి రోజు అమ్మవార్ల వన ప్రవేశం అనంతరం సాంప్రదాయ పూజలందుకున్న అమ్మవార్ల ఆనందం ఆశీస్సులు ప్రజలకు తెలియజేస్తూ శుభసూచకంగా ఈనెల 24వ తేదీ రాత్రి వర్షం పడడం విశేషం. ఈ సందర్భంగా యాదాద్రి మేడారం చల్లూరు జాతర నిర్వాహకులలో ఒకరైన తాజా మాజీ సర్పంచి వంచవీరారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే జాతర అందరి సహకారంతో మరింత ఘనంగా నిర్వహించినట్లు భక్తులకు మరిన్ని సదుపాయాలను కల్పించనున్నట్లు ఆయన చెప్పారు. జాతరకు సహకరించినపోలీసులకు, అధికారులకు, నాయకులకు, నిర్వాహకులకు, జర్నలిస్టులకు, భక్తులకు, ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు వీరారెడ్డి తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

సోమవారం స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఖప్రాయపల్లి జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హెచ్ఎంగా





డి.మధనాచారి, విద్యాశాఖ మంత్రిగా ఆర్.వైష్ణవి, కలెక్టర్‌గా, ఎమ్మెల్యేగా పి.దివ్యశ్రీ, పి.దుర్గాభవాని, డీఈఓగా కే.వైష్ణవిలు ఒక్క రోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి.వెంకన్న, సెక్రటరీ సహేష్, ఉపాధ్యాయులు ఏ.రాంబాబు, కే.శ్రీధర్, ఏ.శ్రీహరి, బి.యాదయ్య, ఎం.జయశ్రీ, ఎండీ.గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

నేటి యువత ఎదుర్కొంటున్న ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పాలకవర్గాలపై ఉద్యమించాలని ఏఐవైఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కళ్ళెం కృష్ణ, దేశ పాలకుల విధానాలు నేటి యువత కర్తవ్యం అనే అంశంపై ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న వరంగల్‌లో జరిగే యువజన రాష్ట్ర సమ్మేళనం యొక్క పోస్టర్‌లను యాదగిరిగుట్టలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ.. సమగ్ర యువజన విధానం అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి అందించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఉద్యమాలు నిర్వహిస్తుందని, ఈనెల 28న వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు యువజనలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, గోపగాని రాజు, పేరబోయిన బంగారు, ఏఐవైఎఫ్ నాయకులు కంబాల వెంకటేష్, అనంతుల నరసింహ, తోటకూర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారిదారులపై పోలీసుల దాడులు

చిన్నగూడూరు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

మండలంలోని తుమ్మలచెరువు తండాలో ఎస్సై రూప్సీ ఆదేశాల మేరకు హెడ్‌కానిస్టేబుల్ కిషన్, సిబ్బంది మోహన్‌తో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు ధరావత్ తారమ్మ ఇంటి వద్ద తనిఖీలు చేయగా 5లీటర్ల గుడుంబా, 100లీటర్ల బెల్లంపానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. బెల్లం సరఫరా చేస్తున్న వ్యక్తి వివరాలు అడుగగా వీరారం గ్రామానికి చెందిన ముత్యాల శ్రీను అని తెలియడంతో అతనిఇంటిపై దాడులు చేయగా 50కిలోల నల్లబెల్లం, కిలో పటికను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రూప్సీ వారిపై కేసు నమోదు చేసి ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారుచేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కాగా పెట్రోలింగ్‌లో భాగంగా మండలంలోని జయ్యారం క్రాస్‌రోడ్ వద్ద మేగ్యతండా నుండి మహబూబాబాద్‌కు పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వేముల ధనుంజయ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ పెట్రోలింగ్‌లో పోలీసులు కిషన్, సోమయ్యలు ఉన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

వలిగొండ ప్రభాతవార్త:

లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన మంత్రి స్వామి(60) సొంత పని నిమిత్తం వలిగొండకు వచ్చి తిరుగు ప్రయాణంలో తన టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తుండగా వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని భార్య మంత్రి మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, లారీ డ్రైవర్‌ను, లారీని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం హర్షణీయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కే.శ్రీనివాస్ రెడ్డిని నియమించడాన్ని హర్షిస్తూ టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షుడు నోముల నర్సిరెడ్డి, సంఘ నాయకులు సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్‌గా నిష్పక్షపాతంగా, నిస్వార్థంగా, సమర్థవంతంగా శ్రీనివాస్ రెడ్డి నెరవేర్చారని, తిరిగి తెలంగాణ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్‌గా నియామకం కావడం పట్ల జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం కానుందాన్ని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వి.నర్సింహ్మ, ఎన్.యాదిరెడ్డి, పి.జహంగీర్, సీహెచ్.శ్రీనివాస్, వై.గోవర్ధన్‌రెడ్డి, ఎస్.శివకుమార్, ఎం.నరేందర్, వై.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటి చైర్మన్ పదవి కొరకు వినతి

కేసముద్రం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)
గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతూ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి తనకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కేటాయించాలని మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ పిసిసి సభ్యుడు గుగులోతు దస్రునాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌కు తరలివెళ్లిన దస్రునాయక్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను నేతలను కలిసి మాట్లాడిన విషయాన్ని వెల్లడించారు. ఇన్ని సంవత్సరాలుగా మండలంలో కాంగ్రెస్‌పార్టీ కొరకు అహర్నిషలు కష్టపడుతూ, పార్టీని నమ్ముకొని పార్టీ ఆదేశాలను, సిద్దాంతాలను అనుసరించానన్నారు. పార్టీ



అధికారంలో లేని సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అన్యాయం జరిగిన ప్రతిచోట పార్టీ పక్షాన నిలబడి పోరాటాలు చేసానన్నారు. ఈ విషయాలను మొత్తం నేతలకు వివరించడం జరిగిందని, వారు తన వినతికి సానుకూలంగా స్పందించారని దస్రునాయక్ తెలిపారు.

## శివకోటేశ్వరాలయ అభివృద్ధి పనులు ప్రారంభం

కేసముద్రంరూరల్, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)



మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పురాతన శివకోటేశ్వర ఆలయం చుట్టూ రావుల విజయ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు చేపట్టారు. గతంలో బొడ్రాయి సందర్భంగా విజయ్‌పాల్‌రెడ్డి రూ.75వేలు గుడి పరిసర ప్రాంత అభివృద్ధి కోసం ఇస్తామని చెప్పి సోమవారం సంబందిత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

గంగారం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)



ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయిన ప్రమాదంలో మండలంలోని మహాదేవునిగూడెం గ్రామానికి చెందిన మేడ సారంగపాణి తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం జరిగింది. సారంగపాణి తన స్వంత పనికోసం ద్విచక్రవాహనంపై కొత్తగూడ మండల కేంద్రానికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోని కిష్టా పురం రోడ్డు దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి పోయింది. ఈ సంఘటనలో సారంగపాణి తీవ్రంగా గాయపడగా 108లో కొత్తగూడ పిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు.

## వైభవంగా స్వామివారికి చక్రస్నానం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)
హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్టపై వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పట్టు వస్త్రాలు, తులసిమాలలతో అలంకరించి వేదపఠనం చేశారు. వేదాంతం మోహనకృష్ణమాచార్యులు వేదపారాయణాలను గానం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సప్తస్వర శ్రీనివాస భజనమండలి వారు పాటలతో భక్తులను అలరించారు. అదేవిధంగా రంగస్థల కళాకారుల సంఘం నిర్వాహకులు దొంతగాని సత్యనారాయణ బృందం ప్రదర్శించిన డ్యాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమం యువకులను ఉత్సాహపరిచింది. రాత్రి బలిహరణ, పూర్ణాహుతి జరిపి దోపు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, ప్రధాన అర్చకులు నర్సింహాచార్యులు, భాస్కరాచార్యులు, స్థానాచార్యులు దామోదరాచార్యులు, రామకృష్ణమాచార్యులు, జగన్నాధాచార్యులు, కళాకారులు కంబాల శ్రీనివాస్,వెంకట శివ, వెంకటరామయ్య, భక్తులు గుండా రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, శ్రీనివాస్, సీత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)
స్థానిక ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, అన్న ప్రసాదవితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమా లలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి కళ్యాణం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మండలపరిధిలోని శ్రీఆదివరాహలక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీరుక్మిణి సత్యభామ గోదాసమేత వేణుగోపాలస్వామివారి కళ్యాణంసోమవారం అత్యంత వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ కుమారాచార్యులు, మేఘశ్యామ్, యశస్విని. కిరణ్, రమేష్, భక్తులుపాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)
ఈనెల 29న హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రారంభమవుతున్న బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని బిజెపిపార్టీ కార్యాలయంలో విజయసంకల్ప యాత్ర సన్నాహక సమావేశాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంటి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బా భాగ్యరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం మోడీ, మోడీ కోసం మనం అనే నినాదంతో ముందుకు సాగుతూ నల్లగొండ పార్లమెంట్‌లో బిజెపి జెండాను ఎగురవేసి ప్రధాని మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.బిజెపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలోహుజూర్‌నగర్ అసెంబ్లీ ఇంఛార్జ్ శ్రీలతారెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు నరేష్‌గౌడ్, సతీష్, కార్తీక్, జిల్లా, మండల,బూత్ నాయకులు పాల్గొన్నా రు.






## సడలమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ

గంగారం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)



మండలంలోని జంగాలపల్లి శివారు అంజన్నగుంపు గ్రామంలో సడలమ్మ గుడి నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ధనసరి వంశీయుల ఇలవేల్పుగా ఉన్న సడలమ్మ తల్లిని పూజిస్తూ గ్రామానికి చెందిన ఆదివాసీలు ప్రతి సంవత్సరం పండుగ జరుపుకుంటారు. ఇంతకాలం సడలమ్మ తల్లికి గుడి లేకపోవడంతో గ్రామస్తులంతా గుడి నిర్మాణానికి సిద్ధమయ్యారు. ఇందు కొరకు విరాళాలు సేకరించి నిర్మాణ వ్యయాన్ని సమకూర్చుకున్నారు. ఈ క్రమంలో గుడి నిర్మాణం కొరకు సోమవారం భూమిపూజ జరిపారు. ఈ కార్యక్రమంలో ధనసరి సారయ్య, వినోద్, సమ్మయ్య, అల్లెం అశోక్, ఈసం నాగేశ్వర్, రవితేజ, పద్మ, అరుణ్, కమల పాల్గొన్నారు.

## జంగాలపల్లిలో సేవాలాల్ జయంతి

గంగారం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)



మండలంలోని జంగాలపల్లి గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్‌మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగ్‌బండారో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న నంగారభేరి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే టిఎస్‌పిసి సమావేశాలు నిర్వహించి పూర్తి శాతం రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలన్నారు. ఆ తర్వాతనే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టాలన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుభూములకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నంగారభేరి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మోహన్‌నాయక్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కేశవ్‌నాయక్, సేవాలాల్ గుడి పూజారి భూక్య తావుర్యానాయక్, శివరాంనాయక్, సీతారాంనాయక్, భోజ్యానాయక్, సుమన్‌నాయక్, సేవాలాల్‌నాయక్ పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)
నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 27న మంగళవారం ఉదయం 11గం.లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎండివో డి.సోమసుందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి సకాలంలో ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

## రాజకీయ నాయకులతో ఈవీఎంగోడౌన్ మొదటిదశ తనిఖీ పూర్తి



### వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**కలెక్టరేట్(మట్టెవాడ), ప్రభాతవార్త :**

వరంగల్ ఏనుమాముల మార్కెట్‌యార్డులోని ఈవీఎం గోడౌన్‌లో ఈసీఐఎల్ నుంచి అదనంగా స్వీకరించిన 50ఈవీఎంలకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం ఈసీఐఎల్ ఇంజనీర్లచే మొదటిదశ తనిఖీ నిర్వహించడం జరిగింది. రానున్న లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందికి ఈవీఎంలపై శిక్షణ నిమిత్తం జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయానికి, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు పది ఈవీఎంల చొప్పున 40ఈవీఎంలను కేటాయించడం జరిగింది. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, ఉపతహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎనినకల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

ప్రజావాణిలో చేసుకున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 3 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం మహా జాతర విజయవంతం చేసిన అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మేడారం జాతర పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయని, వచ్చే ఎన్నికలకు జిల్లా అధికారులు పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డేంజర్ జోన్‌లోని ఇండ్లను సేకరించాలి..

### ఓపెన్‌కాస్ట్ గనిని అడ్డుకున్న నిర్వాసితులు

### పరిస్థితిని సమీక్షించిన డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి

**మల్హార్‌రావు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల, దాని అనుబంధ గ్రామమైన కాపురంలో ఏఎమ్మార్ సంస్థ నిర్వహిస్తున్న బొగ్గుగనులను సోమవారం తాడిచర్ల గ్రామంలో డేంజర్‌జోన్‌గా ప్రకటించిన ప్రాంతానికి చెందిన ప్రజలు ఉపరితల బొగ్గుగనుల వద్దకు చేరుకొని కార్యకలాపాలు నిలిపివేశారు. గత కొన్ని సంవత్సరాలుగా గని నుండి వెలబడుతున్న దుమ్ము, ధూళితో పాటు, బ్లాస్టింగ్ దెబ్బలకు ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో భయంభయంగా బతుకుతున్న తమకు వేరేచోట పునరావాసం కల్పించాలని ఎన్నిసార్లు అధికారులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం విడుదల చేసిన ఫల్మినరీ నోటిఫికేషన్ కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే అని, ప్రస్తుతం దాని గడువు కూడా ముగిసిపోయిందని ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకు స్పష్టమైన హామీ వచ్చే వరకు కదిలేది లేదని ప్రజలు నిరసనకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. అయినా పరిస్థితి సర్దుమనుగకకపోవడంతో అక్కడికి చేరుకున్న జెన్‌కో సిఇ సిద్ధయ్య మాట్లాడుతూ..గడిచిన ఆరె నెలల నుండి అధికారులందరూ ఎన్నికల హడావిడిలో ఉండడంతో ఆలస్యం జరిగిన మాట వాస్తవమే అని, మూడు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంలో ఆందోళన విరమించారు. సంఘటన స్థలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కొయ్యూరు, కాటారం, మహదేవపూర్ ఎస్సైలు వడ్లకొండ నరేష్, మ్యాక అభినవ్, కొట్టే ప్రసాద్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.





## కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

కేయూలో పార్ట్‌టైం అధ్యాపకులు పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు. పార్ట్‌టైం అధ్యాపకుల డిమాండ్‌లు అర్హత ఉన్న పార్ట్‌టైం అధ్యాపకుల అందరిని కాంట్రాక్టు అకాడమిక్ కన్సల్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, పీరియడ్ రెమ్యున రేషన్ రూ.700 నుంచి రూ.1000 పెంచాలనే ప్రనదాన డిమాండ్లను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముందుంచారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడుతూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మీ సమస్యను సీఎం దృష్టికి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. ఈ ధర్నాను ద్దేశించి కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజు ధర్నా న్యాయబద్ధమైనదని అన్నారు. డా.మామిడి లింగయ్య మాట్లాడుతూ పార్ట్‌టైం అంధ్యాపకులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. డా.శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ పార్ట్‌టైం అధ్యాప కులు ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించు కోవాలని తెలిపారు. ధర్నాలో డా.రాంబాబు, డా.నరేందర్, డా.దేవోజీ, డా.వినోద, డా.శేషు, డా.వినీత, డా.సుధీర్, డా.రమేష్, డా.వీరేందర్, డా.విజయ్, డా.చారి, డా.శ్రీధర్, డా.స్వామిశరణ్, డా.భిక్షపతితోపాటు పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఈనెల 28నుంచి పరీక్షలు ప్రారంభం

### నిముషం ఆలస్యమైనా అనుమతించరు

### డీఐఈవో బైరి శ్రీనివాస్



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**

ఈనెల 28నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి బైరి శ్రీనివాస్ తెలిపారు. కలెక్టరేట్‌లోని డీఐఈవో కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఐఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 28నుంచి మార్చి 16వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని తెఇపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి మొత్తం 9,140మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు మొత్తం 3,166, ఒకేషనల్ విద్యార్థులు 1,197మంది పరీక్షలకు హాజరు కానున్నారని, అదేవిధంగా ద్వితీయ సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు 3,578మంది, ఒకేషనల్ విద్యార్థులు 1,198మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. పరీక్షలకు ఒక ఫ్లయింగ్‌స్క్వాడ్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని, అలాగే హాల్‌టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్, ఎగ్జామ్ ప్యాడ్, మ్యాథమెటికల్ పరికరాలు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నోట్‌బుక్కులు, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వాటిలో జనగామ మండలానికి-10, నర్మెటకు 1, స్టేషన్‌ఘన్‌పూర్‌కు 3, జఫర్‌గడ్‌కు 1, పాలకుర్తి 1, కొడకండ్ల 1, దేవరుప్పులలో 1చొప్పున పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోచ్చని తెలిపారు. అనంతరం పరీక్షలకోసం విద్యార్థులు పడే మానసిక ఒత్తిడినుంచి బయటపడేందుకు గాను 14416టోల్‌ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ద్వారా నిపుణులు తగు సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. సమావేశంలో ఆంజనేయరాజు, శేఖర్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన వారికి మెమోంటోలు బహూకరణ

### బహూకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రంలో గత 15 రోజుల నుండి నియోజకవర్గస్థాయి పొన్నం ప్రభాకర్ క్రికెట్ టోర్నమెంట్ మండల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కేంద్రంలో టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మెమోంటో నగదు అందజేసినట్లు నిర్వాహకులు ఆంబాల శ్రీకాంత్ బక్కి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ గెలుపొందిన వారికి బహుమతులను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు హింఫె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, రాజేశ్వరరావు, సంతాజి గొర్రె మహేందర్, శీలం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.